RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 138, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 29 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

## తెలంగాణలో వరద బీభత్సం.. రంగంలోకి దిగిన సైన్యం, వాయుసేన

తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు, వరదలు




సహాయక చర్యల కోసం రంగంలోకి భారత సైన్యం

కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో చిక్కుకున్న 30 మంది బాధితుల రక్షణకు వాయుసేన హెలికాప్టర్ ఏర్పాటు

కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో రాజ్‌నాథ్ సింగ్ ఆదేశాలు

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ.. జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం

ఏడేళ్ల తర్వాత తొలిసారిగా చైనాకు ప్రధాని నరేంద్ర మోదీ

గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం ఇదే మొదటి పర్యటన

ఎస్సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేక భేటీ




## ఈ సమయంలో ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తారా?

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టు సీఎం తీరు
- భారీ వర్షాలతో కామారెడ్డి పట్టణానికి పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు
- ప్రజలు కష్టాల్లో ఉంటే ఒలింపిక్స్, మూసీ సుందరీకరణపై సమావేశాలా అని ప్రశ్న
- మరో నాలుగు రోజులు వర్ష సూచన ఉన్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపణ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజలు భారీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ముఖ్యమంత్రి మాత్రం మిగతా.. 2లో



# కూలిన ప్రాజెక్టుకు.. నిలబడిన ప్రాజెక్టుకు తేడా ఉంది

- ★ నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడింది
- ★ అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు
- ★ మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దాం

వివరాలు 2లో..



పెద్దపల్లి: గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (గురువారం) ఏరియల్ సర్వే నిర్వహించారు. సీఎం బృందం బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి పెద్దపల్లి జిల్లాకు చేరుకున్నారు. గోలివాడ పంప్ హౌజ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి బృందం పరిశీలించారు. ఏరియల్ వ్యూ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ సీఎస్, డీజీపీ జితేంద్ర, తదితరులు ఉన్నారు. ముందుగా ఎల్లంపల్లిలో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్ జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.



## తెలంగాణలోని ఆ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ

నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్

- ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన
- ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ




## టెక్స్‌టైల్ రంగానికి కేంద్రం ఊరట

పత్తి దిగుమతులపై సుంకం మినహాయింపు పొడిగింపు

ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు కొనసాగనున్న రద్దు

11 శాతం దిగుమతి సుంకం నుంచి పరిశ్రమకు ఉపశమనం

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. హామీలన్నీ అమలు చేస్తున్నాం

- సంక్షేమ పాలనలో టీడీపీది చెరగని ముద్ర
- అబద్ధాలను తిప్పికొట్టండి.. అర్హులకు అండగా నిలవండి
- పెన్షన్లు తెచ్చింది మనమే... పెంచింది మనమే... వాళ్లకు మాట్లాడే అర్హతే లేదు
- తెలుగు ప్రజలకు సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీ
- దివ్యాంగుల పింఛనును రూ. 500 నుంచి రూ. 6000కు పెంచింది తామేనని స్పష్టీకరణ
- మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేల ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం
- మాట్లాడ్డానికే అర్హత లేని పార్టీ మనల్ని విమర్శిస్తోందన్న ముఖ్యమంత్రి




అమరావతి: తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం పార్టీయేనని, పింఛన్ల పథకాన్ని ప్రవేశపెట్టింది, దాన్ని దశలవారీగా పెంచుతూ వస్తున్నది కూడా తమ ప్రభుత్వాలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పింఛన్ల విషయంలో విమర్శలు చేస్తున్న వైసీపీకి కనీసం మాట్లాడే అర్హత కూడా లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాట్లాడ్డానికే అర్హత లేని పార్టీ తమను విమర్శిస్తోందని మండిపడ్డారు. మంత్రులు, మిగతా.. 2లో

## ప్రకాశం బ్యారేజీకి మళ్లీ భారీగా వరద ప్రవాహం .. మూడు లక్షలకుపైగా క్యూసెక్కులు సముద్రంలోకి

ప్రకాశం బ్యారేజికి ఇన్ ఫ్లో 3.13 లక్షల క్యూసెక్కుల వరద నీరు

69 గేట్లను పూర్తిగా ఎత్తి మొత్తం వరద నీరు దిగువకు విడుదల

లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీని ఫలితంగా వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇరు తెలుగు రాష్ట్రాల్లోని నీటి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవడంతో మిగతా.. 2లో




## హెలికాప్టర్ పంపలేదు.. ప్రాణాలు పోయాయి: హరీశ్ రావు ఆగ్రహం

వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే రేవంత్ రివ్యూలతో కాలక్షేపం చేస్తున్నారన్న హరీశ్

రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ఫైర్

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మెదక్‌లో ఇద్దరు చనిపోయారని ఆరోపణ

## రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు



అమరావతి: ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సమీక్షలో నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. "కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.




## హిమాచల్‌లో జల ప్రళయం.. 300 దాటిన మృతుల సంఖ్య

హిమాచల్ ప్రదేశ్‌లో వరుణుడి బీభత్సం

ఈ సీజన్‌లో ఇప్పటివరకు 310కి చేరిన మృతుల సంఖ్య

# రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయి

- మోదీ కూడా ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారు
- బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'
- బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓట్లు తొలగించారని రాహుల్ ఆరోపణ
- బాధితుల్లో ఎక్కువగా బడుగు బలహీన వర్గాలవారేనని ఆరోపణ
- ఓట్ల దొంగతనంపై మరిన్ని ఆధారాలు బయటపెడతానన్న రాహుల్



ఢిల్లీ: ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్– గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన మిగతా.. 2లో

## హెలికాప్టర్ పంపలేదు.. ప్రాణాలు పోయాయి: హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: రాష్ట్రంలో వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా" సీఎం తీరు ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతుంటే, సీఎం మాత్రం మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ నిర్వహణపై సమీక్షలు చేయడం దారుణమని అన్నారు. మెదక్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ బృందంతో కలిసి పర్యటించిన హరీశ్ రావు, రాజాపేట గ్రామంలో వరద నీటిలో కొట్టుకుపోయి మరణించిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇద్దరు అమాయకులు చనిపోయారని ఆరోపించారు. "రాజాపేటలో వరద ఉధృతికి ఇద్దరు వ్యక్తులు కరెంట్ స్తంభం ఎక్కి ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించారు. దాదాపు నాలుగు గంటల పాటు సహాయం కోసం ఎదురుచూశారు. ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించలేదు. చివరకు ఆ స్తంభం కూడా కొట్టుకుపోవడంతో వారు ప్రాణాలు విడిచారు" అని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరాలకు వాడాల్సిన హెలికాప్టర్‌ను పంపి ఉంటే వారి ప్రాణాలు దక్కేవని, కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆయన అన్నారు. ఆ మంత్రి హెలికాప్టర్లను అత్యవసరాలకు మాత్రమే వాడాలని చెబుతారని, కానీ అధికార పార్టీ నేతలు మాత్రం పెళ్లిళ్లకు, బీహార్ రాజకీయాలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కనీసం తాగడానికి నీరు లేక వర్షపు నీటినే తాగుతున్నారని, ధూప్ సింగ్ తాండా లాంటి అనేక గ్రామాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇవ్వాలని కోరారు.

## తెలంగాణలో వరద బీభత్సం.. రంగంలోకి దిగిన సైన్యం, వాయుసేన

హైదరాబాద్: తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వరదలకు దారితీశాయి. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో వరద నీటిలో సుమారు 30 మంది చిక్కుకుపోవడంతో వారిని రక్షించేందుకు భారత వాయుసేన రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. బండి సంజయ్ నేరుగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దీంతో హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోని అధికారులకు తక్షణ ఆదేశాలు అందాయి. ఫలితంగా, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన హెలికాప్టర్ సిద్ధమైంది. మరోవైపు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వరద పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉండటంతో భారత సైన్యం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఆర్మీకి చెందిన ప్రత్యేక బృందాలు (ఫ్లడ్ రిలీఫ్ కాలమ్స్) రంగంలోకి దిగి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నాయని సదరన్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్మీ ఇంజనీరింగ్ టాస్క్‌ఫోర్స్‌లు దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరిస్తూ, అడ్డంకులను తొలగిస్తున్నాయి. వైద్య బృందాలు బాధితులకు తక్షణ సేవలు అందిస్తున్నాయి. ప్రత్యేక బోట్లు, ఇతర పరికరాలతో వరదల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, వారికి అవసరమైన సహాయక సామగ్రిని అందజేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు వరద నీరు పోటెత్తుతోంది. నల్గొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టులోకి ప్రమాదకర స్థాయిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. అలాగే, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో అధికారులు 18 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## తెలంగాణలోని ఆ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారాబాద్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయి

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఈరోజు సీతామఢీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది పేర్లను అక్రమంగా తొలగించారని, ఇది ఓట్ల దొంగతనం కిందకే వస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయి. గతంలో మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోనూ ఇదే విధంగా చేశారు. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. కానీ, బిహార్ ప్రజలు తమ ఓట్లను దొంగిలించడానికి అంగీకరించరు" అని హెచ్చరించారు. తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాలకు చెందినవేనని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి రాబోయే రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని రాహుల్ స్పష్టం చేశారు. కొంతమంది పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చేందుకే బీజేపీ ప్రజల ఓటు హక్కును కాలరాస్తోందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా దొంగిలించిన ఓట్లతోనే ఏర్పడిందని, ప్రధాని సైతం ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని సంచలన ఆరోపణలు చేశారు. యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ స్థానిక సీతాదేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17న ప్రారంభమైన 'ఓటర్ అధికార్ యాత్ర' 16 రోజుల పాటు 1300 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. వచ్చే నెల 1న పట్నాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగియనుంది.

## ఉల్లి రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్

అమరావతి: ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై గురువారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాలపై అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..'ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లల్లో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి." అని సీఎం అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కేటీఆర్ టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్.. ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే పరిశీలించి అభ్యంతరాలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు. ఓటర్ జాబితాలో అక్రమాలు,అవకతవకలు జరిగితే కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇందుకోసం ఎమ్మెల్సీలు ఎల్.రమణ, డా.దాసోజు శ్రవణ్, లీగల్ సెల్ ఇంఛార్జ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు.

## కూలిన ప్రాజెక్టుకు.. నిలబడిన ప్రాజెక్టుకు తేడా ఉంది

మొదటి పేజి తరువాయి

స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం" అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు.

## కుండపోత వర్షం.. కామారెడ్డి, మెదక్ జిల్లాలు అతలాకుతలం



కామారెడ్డి, మెదక్ జిల్లా: అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురిసింది. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో అత్యధికంగా 43.1 సెం.మీ వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 32.3 సెం.మీ, మెదక్ జిల్లా సర్దానలో 30.2 సెం.మీ, కామారెడ్డి పట్టణంలో 28.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్నూర్‌లో 27.9 సెం.మీ, నిర్మల్ జిల్లా వద్యాల్‌లో 27.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27.5 సెం.మీ, మెదక్‌జిల్లా నాగాపూర్ గ్రామంలో 26.6 సెం.మీ, కామారెడ్డి జిల్లా పాత రాజంపేటలో 24.6 సెం.మీ, లింగంపేటలో 22.5 సెం.మీ, దోమకొండలో 20.2 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథ్‌పేట్‌లో 24.1 సెం.మీ, ముజిగిలో 23.1 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 20.2 సెం.మీల వర్షం పాతం నమోదైంది. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ పరిధిలో నేటి పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు.

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ.. జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం

ఢిల్లీ: భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది. జపాన్ లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, "గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

## హిమాచల్‌లో జల ప్రళయం.. 300 దాటిన మృతుల సంఖ్య

హిమాచల్ ప్రదేశ్: హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు సృష్టిస్తున్న విలయం అంతా ఇంతా కాదు. కుంభవృష్టి, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో రాష్ట్రం అతలాకుతలమవుతోంది. ఈ ఏడాది జూన్ 20న వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు వివిధ ప్రమాదాల్లో 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఆగస్టు 27 నాటికి మృతుల సంఖ్య 310కి చేరింది. వీరిలో 158 మంది నేరుగా వర్ష సంబంధిత ప్రమాదాలైన కొండచరియలు విరిగిపడటం, ఇళ్లు కూలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం, విద్యుత్ షాక్ వంటి కారణాలతో మరణించారు. మరో 152 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. ఈ ప్రకృతి విపత్తులో సుమారు 369 మంది గాయపడగా, మరో 38 మంది ఆచూకీ గల్లంతైంది. ఈ వర్షాల కారణంగా మండి జిల్లా అత్యంత తీవ్రంగా నష్టపోయింది. ఒక్క మండి జిల్లాలోనే 51 మరణాలు సంభవించగా, కాంగ్రాలో 49, చంబాలో 36, సిమ్లాలో 28 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టం కూడా భారీ స్థాయిలోనే ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల నష్టం విలువ మొత్తం రూ.2,62,336.38 లక్షలు దాటినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. బుధవారం సాయంత్రం నాటికి రాష్ట్రవ్యాప్తంగా రెండు జాతీయ రహదారులతో సహా 582 రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా కులు, మండి, కాంగ్రా, సిమ్లా జిల్లాలపై ప్రభావం ఎక్కువగా ఉంది. కేవలం కులు జిల్లాలోనే ఎన్‌హెచ్-03, ఎన్‌హెచ్-305 మార్గాలను అధికారులు మూసివేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,155 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 346 తాగునీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ఈ సమయంలో ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తారా? రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. రోమ్ నగరం అగ్నికి ఆహుతవుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించిన చందంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. భారీ వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణానికి రోడ్డు మార్గాలన్నీ మూసుకుపోయి, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇటువంటి కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి, ఇతర అంశాలపై దృష్టి పెట్టడం దారుణమని అన్నారు. రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా, ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం లేదని కేటీఆర్ ఆరోపించారు. క్లిష్ట సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం విస్మరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ నిర్వహణ, మూసీ నది సుందరీకరణ వంటి అంశాలపై సమావేశాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కేటీఆర్, బండి సంజయ్ ఆప్యాయ పలకరింపు

సిరిసిల్ల: తెలంగాణ రాజకీయాల్లో నేతల మధ్య మాటల తూటాలు పేలడం కొత్తేమీ కాదు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ మధ్య మాటల యుద్ధం అనునిత్యం కొనసాగుతూనే ఉంటుంది. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించడం, రాజకీయ వేదికలపై ఘాటు విమర్శలు చేసుకోవడం సర్వ సాధారణం. అలా పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉండే ఈ రాజకీయ ప్రత్యర్థులు.. ఎదురుపడితే ఎలా ఉంటుందో అన్న ఉత్కంఠకు తెరపడింది. గురువారం, తెలంగాణలోని సిరిసిల్ల జిల్లాలో వరద బీభత్సం నేపథ్యంలో కేటీఆర్ వరద బాధితులను పరామర్శించి తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా వరద ప్రాంతాలను సందర్శించేందుకు అక్కడికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో కేటీఆర్‌కు బండి సంజయ్ ఎదురుపడ్డారు. వీరిద్దరూ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ హఠాత్ పరిణామం అక్కడ ఉన్నవారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు రాజకీయాలకు అతీతంగా వెల్లివిరిసిన మానవత్వం అంటూ కామెంట్లు కురిపిస్తున్నారు. విపత్తు సమయంలో నాయకుల మధ్య ఏర్పడిన ఈ సానుకూల పరిణామం, ప్రజల్లో మంచి సందేశాన్ని పంపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రకాశం బ్యారేజీకి మళ్లీ భారీగా వరద ప్రవాహం .. మూడు లక్షలకుపైగా క్యూసెక్కులు సముద్రంలోకి

మొదటి పేజి తరువాయి



ఎగువ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇరు తెలుగు రాష్ట్రాల్లోని నీటి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వరద నీటితో కృష్ణా, గోదావరి నదులు ఉరకలెత్తుతూ సముద్రంలో కలుస్తున్నాయి. వారం రోజుల క్రితం ధవళేశ్వరం నుంచి పది లక్షల క్యూసెక్కులకు పైగా గోదావరి వరద నీరు, ప్రకాశం బ్యారేజీ నుంచి సుమారు 5 లక్షల క్యూసెక్కులకు పైగా కృష్ణానది వరద నీరు సముద్రంలో కలిసింది. ఆ తర్వాత కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రభావం తగ్గింది. అయితే, మళ్లీ రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ క్రమంలో విజయవాడ ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం బ్యారేజీలోకి 3,13,354 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో 69 గేట్లను పూర్తిగా ఎత్తి అంతే మొత్తం నీటిని కృష్ణా నదిలోకి దిగువ దిశగా విడుదల చేస్తున్నారు.

పులిచింతల నుండి వరద ఉద్ధృతి

ఎగువ ప్రాంతమైన పులిచింతల ప్రాజెక్టు నుంచి కూడా వరద ప్రవాహం భారీగా వచ్చి చేరే సూచనలు కనిపిస్తున్నాయి. ఈరోజు ఉదయం 9 గంటల ప్రాంతానికి పులిచింతలకు ఇన్ ఫ్లో 3,48,727 క్యూసెక్కులు ఉండగా, అధికారులు 3,73,816 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మరో రెండు మూడు గంటల్లో ప్రకాశం బ్యారేజీ వద్ద "మొదటి ప్రమాద హెచ్చరిక" జారీ చేసే అవకాశం ఉంది.

నదీ పరీవాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు

వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కృష్ణా నది పరీవాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. నదీ పరీవాహక ప్రాంత పొలాల్లోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేయడంతో పాటు, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారు.

## సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. హామీలన్నీ అమలు చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

మాట్లాడ్డానికే అర్హత లేని పార్టీ తమను విమర్శిస్తోందని మండిపడ్డారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన పునరుద్ఘాటించారు.

సంక్షేమ పాలనలో టీడీపీది చెరగని ముద్ర

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "సామాజిక భద్రతా పింఛన్లను రూ. 30 నుంచి ప్రారంభించి, నేడు రూ. 4000కు పెంచిన చరిత్ర తెలుగుదేశం పార్టీది. కేవలం వృద్ధాప్య పింఛన్లనే తీసుకుంటే, మేం పెంచిన మొత్తమే రూ. 2875 ఉంటుంది. దివ్యాంగుల విషయంలో గత ప్రభుత్వం రూపాయి కూడా పెంచలేదు. వారి పింఛనును రూ. 500 నుంచి ఏకంగా రూ. 6000కు పెంచింది మా ప్రభుత్వమే. అలాగే డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు, మంచానికే పరిమితమై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రూ. 15 వేల వరకు ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది. రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్నాం. దీనికోసం ఏటా సుమారు రూ. 35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని వివరించారు. ప్రజలకు ఇంత మేలు చేస్తున్నప్పుడు, ఈ వాస్తవాలను ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.

అబద్ధాలను తిప్పికొట్టండి.. అర్హులకు అండగా నిలవండి

వైసీపీ కేవలం అబద్ధాల పునాదులపైనే రాజకీయం చేస్తుందని,



వారు చేసిన తప్పులను ఇతరులపైకి నెట్టడంలో దిట్టలని చంద్రబాబు విమర్శించారు. "గత ప్రభుత్వ హయాంలో ఎంతోమంది అనర్హులకు పింఛన్లు ఇచ్చారు. దీనివల్ల నిజమైన అర్హులకు నష్టం జరుగుతోంది. అందుకే ఇప్పుడు అనర్హులను తొలగించి, ప్రతి అర్హుడికీ న్యాయం చేయాలని సంకల్పించాం. ఈ ప్రక్రియలో అధికార యంత్రాంగం ఏమైనా పొరపాట్లు చేస్తే, వాటిని గుర్తించి సరిదిద్దే బాధ్యతను పార్టీ యంత్రాంగం తీసుకోవాలి. ప్రభుత్వపరంగా నేను విధానాలు అమలు చేస్తాను, పార్టీ అధినేతగా మీ నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని లోపాలను సరిదిద్దుతాను. తాత్కాలిక సర్టిఫికెట్లు ఉన్నవారికి కూడా నోటీసులతో సంబంధం లేకుండా పింఛన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ఏ ఒక్క అర్హుడూ నష్టపోకూడదన్నదే మా లక్ష్యం" అని ఆయన భరోసా ఇచ్చారు.

సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. హామీలన్నీ అమలు చేస్తున్నాం

ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలను ప్రతి ఇంటికీ చేరవేసినట్లే, ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. "చెప్పిన మాట ప్రకారం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించాం. ఎంతమంది పిల్లలున్నా ప్రతి తల్లికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ పథకాలను పునరుద్ధరించాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, మత్స్యకారులకు వేట విరామ భృతిని రూ. 20 వేలకు పెంచాం. వీటన్నింటినీ ప్రజలకు వివరించాలి. సెప్టెంబర్ 6న అనంతపురంలో 'సూపర్-6 సూపర్ హిట్' పేరుతో భారీ సభ నిర్వహిస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు. గతంలో గొడవలు, దాడులతో ఉన్న వాతావరణాన్ని మార్చి, ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించామని అన్నారు.

శాశ్వత రాజకీయాలే లక్ష్యం.. పార్టీ నిర్మాణంపై దృష్టి

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించిన కార్యకర్తలను, నేతలను చంద్రబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఏ ఎన్నిక వచ్చినా కూటమే గెలవాలని ఆకాంక్షించారు. ప్రత్యర్థులు చిన్న తప్పును కూడా భూతద్దంలో చూపి దెబ్బతీయాలని చూస్తారని, అందుకే అందరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. త్వరలోనే జిల్లా కమిటీలను ప్రకటించి, రాష్ట్ర కమిటీ కూర్పుపై కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. "కొందరు తాత్కాలిక రాజకీయాలు చేసి ఇబ్బందులు పడతారు. మనం ప్రజల కోసం శాశ్వత రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజల గుండెల్లో నిలిచిపోగలం. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో పెద్దపీట వేస్తాం" అని ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

## బాలాపూర్ భారీ గణనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28): రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ లో ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన భారీ



గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ – "గణనాథుడి సాక్షిగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలాపూర్ బీసీ యూత్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజ రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, మున్నా, జూకంటి సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, కొప్పుల రాజు, తిమ్మని గిరీష్, ఒంగేటి అశ్విన్ రెడ్డి, ఎల్మటి సుమంత్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అలాగే మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే స్త్రీ శక్తి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి: గోళ్ళ సురేష్ యాదవ్



**(నేటి శుభోదయ):** సూపర్ సిక్స్ పథకంలో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, ఆంధ్ర తెలుగింటి ఆడపడుచులకు ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలన్నీ 90శాతం అమలయ్యాయని, ఏడాది కాలంలోనే ప్రజలకు సంక్షేమపథకాలైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని అన్నీ మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## నిమర్జన సమయంలో ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు



నేటి శుభోదయ 28 ఆగస్టు పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి సాగర్ మెయిన్ కెనాల్ బ్రిడ్జి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ కారంపూడి సిఐ టి.వి. శ్రీనివాసరావు ఎస్సై వాసు లను అభినందిస్తున్న మండల ప్రజలు వినాయకచవితి సందర్భంగా మండలంలో పలు గ్రామాలలో వినాయకుడి విగ్రహాలను భక్తులు, ప్రజలు ఏర్పాటు చేసారు. మండలంలో ఎక్కువగా నిమర్జన కార్యక్రమం కారంపూడిలోని వినుకొండ రోడ్డు నందుగల సాగర్ మెయిన్ కెనాల్ బ్రిడ్జి వద్ద జరుగుతుంది. నిమర్జన సమయంలో ప్రమాదాలు జరగకుండా కారంపూడి పోలీసులు ముఖ్యంగా కారంపూడి సిఐ టి. వి శ్రీనివాసరావు, ఎస్సై వాసు లు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చెపట్టి సాగర్ మెయిన్ కెనాల్ బ్రిడ్జి వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసారు. పోలిస్ శాఖ ముందస్తుగా చేపట్టిన చర్యల పట్ల కారంపూడి మండల ప్రజలు, మండలంలోని పలు గ్రామాల గణేష్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసి పోలీసులను అభినందిస్తున్నారు.



## ప్రత్యర్థుల దాడిలో గాయపడ్డ వెంకట ప్రసాద్ కు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన వైసిపి సీనియర్ నాయకులు నక్కా నాగిరెడ్డి..



నూజెండ్ల **(నేటి శుభోదయ):** ఇటీవల ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడి గుంటూరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న టి. అన్నవరం గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భీమనాధుని వెంకట ప్రసాద్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నూజెండ్ల మండలం, వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి గారు. ఈ కార్యక్రమంలో నక్కా నాగిరెడ్డి, గుండాల స్వెనోమ్, జక్కి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి పి అవినాష్ రెడ్డి నరాల శెట్టి శ్రీను కట్టెంపూడి పిచ్చయ్య, చిట్టి గురువారెడ్డి, గొంగటి శ్రీనివాసరెడ్డి, మారాసు కొండలు ,సింగం శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండ పట్టణంలోని సురేష్ హాల్ రోడ్డులో 33 స్నాక్స్ షాప్ నూతన ప్రారంభోత్సవం



నేటి శుభోదయ 28 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ**(నేటి శుభోదయ):** కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు జీవి మాట్లాడుతూ, వ్యాపార రంగంలో యువత అడుగుపెట్టడం అభినందనీయమని,33 స్నాక్స్ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండపాల్లో కొలువుదీరిన వినాయకుడు

## 2 వ రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నైవేద్యాలు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 4 వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు

(చేరాల రవీందర్ మంథని ఆర్సీ ఇంచార్జ్): మంథని, ఆగష్టు – 28 (నేటిశుభోదయ): ఊరు రా వాడవాడల్లో దేదీప్యంగా శోభాయమానంగా అలంకరించిన మండపాల్లో బుధవారం శ్రీ వినాయకుని విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రతి సంవత్సరం భద్రాపద మాసంలో వచ్చే చవితి తిథి రోజున వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం సంప్రదాయం.ఆదిదేవుడైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 4 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీ విఘ్నేశ్వర అనుగ్రహం ఉంటే అంతా శుభం జరుగుతుందని ప్రగాఢ విశ్వాసంతో భక్తులు ఈ తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తుంటారు. నవరాత్రుల చివరి రోజున పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ శ్రీ విఘ్నేశ్వరుని ఊరేగింపు నిర్వహించిన అనంతరం పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేస్తారు.

### వినాయక చవితి రోజు ఎందుకు చంద్రుడిని చూడకూడదు:

వినాయక చతుర్థి రోజున చంద్రుడిని చూస్తే నీలాపనిందలకు గురి కావాల్సి వస్తుందని ఓ నమ్మకం. అలాగే చేయని పనికి తప్పుకి మాటలు పడాల్సి ఉంటుందట. కాబట్టి ఈ సమస్యల బారిన పడకుండా ఉండటం కోసం గణేష్ చతుర్థి రోజు చంద్రుడిని చూడటం అశుభం అని చెబుతారు. ఇదే విషయాన్ని మన పురాణాల్లో కూడా చెబుతారు. ఒకవేళ పొరపాటున చూసిన ఆ దోషం తొలగిపోవడానికి కొన్ని పరిహారాలు కూడా చెప్పారు.



### దీని వెనుక ఉన్న నేపథ్యం:

భాద్రపద శుద్ధ చవితి రోజే మహాశివుడు వినాయకుడికి విఘ్నాధిపత్యం ఇస్తాడు. ఈ మహోత్సవం వేళ అందరూ వినాయకుడికి కుడుములు, ఉండ్రాళ్లు తదితర పిండి వంటలు.. పండ్లు, పానకం, వడపప్పు అన్నీ సమర్పించి పూజిస్తారు. అప్పుడు వినాయకుడు సంతుష్టుడై కడుపు నిండా ఆరగిస్తాడు. మూషిక వాహనానికి కూడా కొచ్చి ఇచ్చి మిగిలినవి చేతపట్టుకొని సూర్యాస్తమయ వేళకు తల్లిదండ్రుల వద్దకు కైలాసానికి వెళ్తాడు. అక్కడ వినాయకుడు తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించబోతాడు. కానీ పొట్ట నిండుగా ఉండటంతో తల్లిదండ్రుల పాదాలను అందుకోలేక బాగా ఇబ్బంది పడతాడు. అప్పుడు వినాయకుడి అవస్థచూసి చంద్రుడు హేళనగా నవ్వుతాడు. దీంతో పార్వతి



ఉగ్రరూపంతో చంద్రుడిని చూసి.. "నిన్ను చూసిన వాళ్లందరూ పాపాత్ములై నీలాపనిందలు పొందుదురుగాక" అని శపిస్తుంది. అప్పటి నుంచి చంద్రుడిని చూసిన వారంతా నిందలు మోయవలసి వస్తుంది.

### శ్రీకృష్ణుడు కూడా బాధితుడేనట

సాక్షాత్తూ శ్రీకృష్ణుడు కూడా శమంతకమణిని అపహరించాడనే నింద మోయాల్సి వస్తుంది. ముల్లోకాల్లో ఉన్న వారంతా ఏదో ఒక నెపంతో నీలాపనిందలు మోస్తారు. ఆ తర్వాత దేవతలంతా "అమ్మా పార్వతీ నీ శాపం వల్ల ముల్లోకాలకూ కీడు వాటిల్లుతోంది. ఉపసంహరించుకో" అని వేడుకుంటారు. కానీ పార్వతి ఒకసారి శపిస్తే దాన్ని వెనక్కు తీసుకోవడం జరగదు కాబట్టి శాపాన్ని పూర్తిగా తొలగించకుండా కొంత సడలింపు సూచించడం అయినది. ప్రతిరోజూ కాకుండా వినాయక చవితి రోజు చంద్రుడిని చూసిన వారు మాత్రమే నిందలు మోయాల్సి ఉంటుంది అని శాప తీవ్రతను తగ్గిస్తుందని శాస్త్రాల్లో పేర్కొనబడినది.

### దోష పరిహారానికి ఇలా చేయండి

ఒకవేళ ఎవరైనా పొరపాటున వినాయక చవితి రోజు చంద్రుడిని చూసినట్లయితే కొన్ని పరిహారాలు పాటించడం ద్వారా నీలాప నిందలు, అవమానాల నుంచి బయటపడొచ్చు. వినాయక చవితి రోజున ఉపవాసం ఉండటం మాత్రమే కాకుండా వినాయక చవితి వ్రత కథను పఠించి ఆ తర్వాత ఆ కథ అక్షత ( అక్షింతలు) లను తలపై వేసుకోవడం ద్వారా ఆ దోషం నుంచి విముక్తి పొందవచ్చు. అలాగే సింహః ప్రసేన మవదీః సింహో జాంబవకా హతః.. సుకుమారక మారోధీః.. తవ హ్యేష శ్యమంతకః అనే మంత్రాన్ని నిర్మలమైన హృదయంతో పఠించడం ద్వారా దోష విముక్తి కలుగుతుంది.

## వినాయక చవితి సందర్భంగా హై మాస్ లైటింగ్ ప్రారంభించిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు

మంథని, ఆగష్టు–28 (నేటిశుభోదయ): మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సూచన మేరకు లక్ష రూపాయల వ్యయం ఏర్పాటు చేసినటువంటి హై మాస్ లైట్ (సెంట్రల్ లైటింగ్) ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక్ట్రిసిటీ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంథని కర్ణ కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు భీముని స్వామి,పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ లు మాట్లాడుతూ....సూరయ్యపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ప్రధానంగా వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని మంత్రి శ్రీధర్ బాబు గారి దృష్టికి సెంట్రల్ లైటింగ్ కావాలని అడిగిన వెంటనే మంజూరు చేయడం జరిగింది అని నాయకులు తెలిపారు. వారు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి మరికొన్ని సెంట్రల్ లైటింగ్ ల కొరకు





మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. త్వరలో వాటిని కూడా పూర్తిగా ఏర్పాటు చేసుకొని మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో శ్రీధర్ బాబు తీసుకు వెళ్తారని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మరియు రైతులు ప్రధానంగా పొలాలకు వెళ్లే రహదారులు కొంచెం ఇబ్బందిగా ఉంది అని కూడా మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దానికి కూడా సానుకూలంగా స్పందించారు తెలిపారు. రానున్న రోజులలో స్థానిక సంస్థల ఎలక్షన్లలో సర్పంచ్ మొదలుకొని ఎంపీటీసీ, జెడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మన గ్రామాలను మన మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని కోరారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి అనేది మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తోనే సాధ్యమని నాయకులు అన్నారు. గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరి తరపున రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనబోయిన ఓదెలు, యూత్ కాంగ్రెస్ మంథని టౌన్ అధ్యక్షులు పెంటరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక శ్రీనివాస్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంజర్ల మల్లేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల నాగేష్, మాజీ వార్డు సభ్యులు ఎరుకల సురేష్, నాయకులు జంజర్ల రాజు జంజర్ల గట్టయ్య, కోరబోయిన కృష్ణ, చెరుకుతోట రమేష్, తానికంటి రమక్క,మందల రాజిరెడ్డి, ఎగ్లాస్పూర్ మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, కొండ్ర రాజయ్య గౌడ్, కమ్మగోని శంకర్ గౌడ్ రాఘవరెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్ గౌడ్,బొద్దుల శ్రీనివాస్, నక్క తిరుపతి,జంజర్ల అమరేందర్, రేపాక రాజు, గ్రామ ప్రజలు రేపాక మల్లయ్య,రౌతు రాజయ్య, రేపాక రాములు, రేపాక శంకర్, బొద్దుల కొమురయ్య,మంథని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి కృపతో వరికపూడిశెల నిర్విఘ్నంగా పూర్తి..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



వెల్దుర్తి: **(నేటి శుభోదయ):** విఘ్నేశ్వరుడి కృపతో నిర్విఘ్నంగా వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరగాలని ప్రార్థించినట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఆశీనులైన గణపతికి ఎమ్మెల్యే జూలకంటి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకర్గ సర్వతోముఖాభివృద్ధి, వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం శరవేగంగా జరగాలని పూజ కార్యక్రమంలో సంకల్పం చేసుకున్నారు. ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తలపట్టిన ప్రతికార్యం విఘ్నాలు తొలగి, విజయవంతంగా పూర్తి కావాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే జూలకంటి ఈ సందర్భంగా పేర్కొన్నారు. చవితి పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి సతీమణి శోభారాణి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ కారంపూడి మండల ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు నూతన కమిటీ అధ్యక్షుడు భరోసా

నేటి శుభోదయ 28ఆగస్టు పల్నాడు జిల్లా కారంపూడి : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న



కారంపూడి మండల ఆర్ఎంపి పిఎంపీల మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు కు భరోసానిచ్చిన అధ్యక్షుడు చంటి పల్నాడు జిల్లా కారంపూడి మండలం లో నిన్నటి వరకు విధులు నిర్వహించిన కారంపూడి మండల ఆర్ఎంపి పి.ఎం.పి అధ్యక్షుడు ఆంజనేయులు అనారోగ్య స్థితిలో ఉండుట గమనించి నూతనంగా ఎన్నికైన టి అచ్యుతరావు చంటి తన ఆర్ఎంపి పి.ఎం.పి లతో వెళ్లి పరామర్శించడం జరిగింది షుగర్ తో బాధపడుతూ అనారోగ్య స్థితిలో ఉన్న ఆంజనేయులు దగ్గరకు వెళ్లి పరామర్శించారు వారి కుటుంబంతో మాట్లాడుతూ ఆర్.ఎం.పి పి.ఎం.పి కారంపూడి మండలంలో ఉన్న ఆర్ఎంపీలందరు వారి గృహానికి చేరుకొని కొంత సమయం అతనితో గడిపారు వారి ఇంటి వారితో కారంపూడి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్.ఎం.పి పిఎంపి యూనియన్ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కారంపూడి మండల అధ్యక్షుడు అచ్యుతరావు చంటి మరియు ప్రధాన కార్యదర్శి షేక్ అక్రమ్ మరియు మండలంలో ఉన్న ఆర్ఎంపి పిఎంపీలు మిత్రులు పాల్గొన్నారు



## అక్రమంగా తరలిస్తున్నా యూరియాను,గ్రానైట్ లారీలను పట్టుకున్న విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

పల్నాడు జిల్లా దాచేపల్లి**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పొందుగుల చెక్పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తుండగా సరైన పత్రాలు లేకపోవడంతో రెండు గ్రానైట్ లారీలను మరియు రెండు మినీ లారీల్లో యూరియాను పట్టుకున్న విజిలెన్స్ అధికారులు... రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూడాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించిన కారంపుడి వ్యాపారి నుండి సరైన పత్రాలు లేకుండా తెలంగాణ తరలిస్తున్న నేపథ్యంలో రెండు టాటా ఏసీలను పట్టుకొని దాచేపల్లి పోలీసులకు అప్పగించారు... గత రెండు రోజులు క్రితం కారంపుడి లోని విజిలెన్స్ అధికారులు, స్థానిక ఎమ్మార్వో , వ్యవసాయ శాఖ అధికారి పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు చేసి యూరియా నిల్వలేదని తేల్చారు... కానీ కారంపుడి నుండి టన్నులు కొద్దిగ అక్రమంగా తెలంగాణ తరలిపోతున్న అధికారులు మాత్రం యూరియా నిలవలేదనటం ఎంతవరకు సమంజసం వారికే అర్థం కావాల్సిన ప్రశ్నగా మిగిలింది వ్యాపారులు అధికారులు కుమ్మక్కు అయ్యి నిల్వలేదనటం కారణమా అని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి చెక్ పోస్ట్ వద్ద విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకోవడంతో గుట్టురట్టైన కారంపుడి వ్యాపారి నిర్వాకం.... కారంపుడి కి చెందిన వ్యాపారిని అదుపులో తీసుకున్న దాచేపల్లి పోలీసులు

## పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

### పలు గ్రామాలకు రాకపోకలు బంద్.

### పల్లె రోడ్లన్నీ అధ్వానం.

### చెరువులు, వాగుల వద్దకు వెళ్ళవద్దని అధికారులు హెచ్చరికలు.



ఏన్కూర్ నేటి శుభోదయం:: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఏన్కూర్ మండల వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండల పరిధిలోని అంజనాపురం– జన్నారం వాగు పై ఉన్న వంతెన పైనుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాల రాకపోకలు రాకపోకలు నిలిపివేశారు. అదేవిధంగా మేడిపల్లి వాగు పై ఉధృతంగా వరదరావడంతో రాకపోకలు తీవ్రంగా స్తంభించిపోయాయి. జన్నారం– అంజనాపురం వెళ్లే మార్గంలో రాకపోకలు నిలిపి వేస్తున్నట్లు హెచ్చరిక బోర్డులనుఏర్పాటు చేశారు. వంతెనలు, నీళ్లు ప్రవశిస్తున్న రోడ్డు ను దాటేందుకు ఎవరూ సాహసించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఏన్కూర్ ఎస్సై రఫీ, మండల తాహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావు సూచించారు. ఇది ఇలా ఉండగా లింగన్నపేట చెరువు నుండి అలుగు పడటంతో తిమ్మారావుపేట వెళ్లే రోడ్డు పై వాహనదారులు రాకపోకలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువుల దగ్గరకు చేపల వేటకు వెళ్లవద్దని పోలీసు , రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చెరువులు, కుంటలు దగ్గరకు ఎవరు వెళ్ళవద్దని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉందని దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



అంజనాపురం వాగు పై పొంచి ఉన్న ప్రమాదం.

ఏన్కూరు మండల పరిధిలోని అంజనాపురం– జన్నారం వాగు పూర్తిగా దెబ్బ తిన్నది. దీంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిని కూలి ప్రమాదం ఉందని , వరద లు ఉధృతి తగ్గిన వెంటనే బ్రిడ్జిని మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.



# మరోసారి కూలిపోయిన ఆధునికీకరణ పనులు

### గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి మరల నాణ్యత తో నిర్మించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు





వైరా, నేటి శుభోదయ ::: వైరా రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు గైడ్ వాల్ మరోసారి విప్పలమడక గ్రామం పారుపల్లి అన్నపూర్ణ కళ్యాణమండపం ఎదురుగా ఏభై మీటర్ల కూలిపోయింది అని ఆధునీకరణ పనుల్లో భాగంగా నిర్మాణం చేసిన గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి నాణ్యత తో నిర్మించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రెండవసారి కూలిన గైడ్ వాల్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైరా ఆధునికీకరణ రెండవ దశ పనులు కు 42 కోట్ల రూపాయలు మంజూరు చేసింది అని అన్నారు, పనులు వర్ష కాలంలో చేయుట తోపాటు కనీసం ఐరన్ లేకుండా కేవలం సిమెంట్, కంకర కాంక్రీట్ వేయడం వల్ల గతం లో వంద మీటర్ల, మరల ఏభై మీటర్ల దూరం కూలిపోయింది అని మరికొన్ని చోట్ల కాంక్రీట్ బీటలు వారిన పరిస్థితి నెలకొంది అని గైడ్ వాల్ పూర్తిగా తొలిగించి మరల నాణ్యత తో నిర్మించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు యనమద్ది రామకృష్ణ, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, కొల్లికొండ వీరభద్రం,గరిడేపల్లి సుబ్బారావు,రామారావు , బసవయ్య రైతులు పాల్గొన్నారు.



## వినాయక చవితి పూజల్లో దేవభక్తుని కిషోర్ బాబు దంపతులు





ఖమ్మం, నేటి శుభోదయ ::: వినాయక చవితి పర్వదినం సందర్భంగా గోపాల పురం 8వ డివిజన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సూపర్ స్టార్ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు, విజయ దంపతులు స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ నవరాత్రులలో ప్రజలందరూ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా జరిగిన వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం

### వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్.

### యాచారం మండలం కేంద్రంలో పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 28: గురువారం యాచారం మండల కేంద్రంలో వి హెచ్.ఎస్.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏర్పడి,18వ,ఆవిర్బవ దినోత్సవం సందర్భంగా యాచారం మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకోవడం జరిగింది, అదేవిధంగా చౌదర్పల్లి గ్రామంలో జండా ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా వి హెచ్ పి ఎస్ అధ్యక్షులు యాచారం జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రాములు, మహమ్మద్ సలీం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్, మండల నాయకులు జాల మల్లేష్, చింతపట్ల గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొంద్రా శంకర్, జోగు మహేష్, కుంటూరు శంకర్, మాస్కు అబ్బయ్య మాడవ స్వామీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యమ అమర వీరుల ఆశయాలు సాధిస్తాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సామెల్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 28: గురువారం సిపిఎం ఆధ్వర్యంలో పాషా, నరహరి స్మారక కేంద్రంలో విద్యుత్ ఉద్యమ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో విద్యుత్తు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటమని గుర్తు చేశారు. 2000 ఆగస్టు 28న బషీర్బాగులో జరిగిన పోరాటంలో పోలీసుల కాల్పులో రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి మరణించగా అనేక మందికి గాయాలయ్యాయన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారాలు మోపే విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వంపై నిరసన తెలిపారు. పోలీసుల తూటాలకు, లాటి చార్జీలకు, బాష్పవాయులు ఉపయోగించిన ప్రజలు చేసిన విద్యుత్ పోరాటంతో చంద్రబాబు ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్నారు. విద్యుత్ పోరాటా అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించాలన్నారు. ఆనాడు చేసిన విద్యుత్ పోరాటంతోనే నేడు ప్రభుత్వాలు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నాయని అన్నారు. విద్యుత్ ప్రైవేట్ పరం చేస్తూ తీసుకొస్తున్న సంస్కరణలను విరమించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, నాయకులు విగ్నేష్, లింగస్వామి, జంగయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలి**

**ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు**

**ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలి**

**విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ::: అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్



హాల్లో గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్, మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు మొదటి జత రాని కొత్త విద్యార్థుల జాబితా, రెండవ జత రాని విద్యార్థుల వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు రెండు జతలు పంపిణీ చేసినప్పటికి ఆన్ లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని, వీటిని గుర్తించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఈ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న పాఠ్య పుస్తకాల స్టాక్ అంతర్గతంగా అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని, కొత్తగా చేరిన విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రాబోయే సమీక్ష నాటికి ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్, సి.ఆర్.పి.లు, మండల విద్యా శాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ సాంకేతిక అంశాలు పరిష్కరించి పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో పని చేయాలని, విద్యార్థుల వారీగా వివరాలు జిల్లా లాగిన్ లో నమోదు అయ్యేలా సీఎంఓ పర్యవేక్షించాలని అన్నారు. మండల విద్యా శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల పెండింగ్ ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో పదోన్నతులు లభించిన ఉపాధ్యాయులు, సిబ్బంది రిలీవ్, నూతన వర్క్ ప్లేస్ జాయినింగ్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో అవసరానికి మించి టీచర్లు ఉన్న పాఠశాల జాబితా, టీచర్ల జాబితా తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పదోన్నతులు కారణంగా ఏర్పడిన ఖాళీలలో, అవసరమున్న పాఠశాలల్లో ఈ టీచర్లను అడ్జస్ట్ చేస్తూ సెప్టెంబర్ లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఏపిఎంలు, సిఆర్పిలు, ఏఎస్ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ఠ కార్యాచరణ

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం, నేటి శుభోదయ ::: గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ఠ కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక



చేసిన 63 మంది మాస్టర్ లకు గురువారం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం క్రింద 79 వేల 156 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుండగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం (70 శాతం), రాష్ట్ర ప్రభుత్వం (30 శాతం) భరిస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలో 9 మండలాల పరిధిలో 35 గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల లోని గిరిజన జనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ఇంకా ఏమేమి వసతులు కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ, వారికి అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో గిరిజన జనాభాకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద పక్క ఇండ్లు, జల్ జీవన్ మిషన్ క్రింద త్రాగు నీరు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాలలో రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. పీ.ఎం. సూర్య ఘర్ పథకం క్రింద గ్రామాలలో ఆసక్తి గల గిరిజనుల ఇంటిపై సోలార్ విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండేలా చూడాలని, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు అందించాలని, అవసరమైన చోట అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా కాకుండా, గిరిజనులకు కావాల్సిన సదుపాయాలు, వసతులు వారే నిర్ణయించుకొనే విధంగా వారికి సులభతరం చేయాలన్నారు. తరతరాల నుండి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వాల నుండే సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు తెలుసుకొని, నిజాయితీగా, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, అంకితభావంతో ప్రతి గిరిజనుడికి విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అధికారులతో, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## అనుదీప్ దురిశెట్టి

### వరద, వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

### అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

### రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు



ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పోరేటర్ మేదరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.





## మంతన్ గౌరెల్లి గ్రామంలో స్థానిక సమస్యల మీద సిపిఎం పార్టీ ధర్నా

### సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్.

### గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఆగస్టు 28: గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపియం మంతన్ గౌరెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల మీద 2వ వార్డు లో ఇంటింటికి తిరిగి సర్వే సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్ మాట్లాడుతూ, అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపిటిసి తావు నాయక్ మాట్లాడుతూలి స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా చేస్తుందని విమర్శించారు.మంతన్ గౌరెల్లి గ్రామంలో రెండవ వార్డులో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని అన్నారు. బోర్ నీళ్లు 15 రోజులు ఒకసారి వచ్చిన ఒకటి లేదా రెండు బిందెలు మాత్రమే వస్తుందని అన్నారు. నీళ్ల కోసం ప్రజలు వ్యవసాయ పొలాల నుండి నీళ్లు తీసుకొస్తుంటే ఆ పొలాల రైతులు నీళ్ల కోసం రాణించడం లేదని




త్రాగడానికి నీరు లేక ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొన్నిచోట్ల పైపులు లీకేజ్ వల్ల అసలు నీళ్లు రావడంలేదని అన్నారు. తక్షణమే కొత్త పైపులైన్ వేపిచ్చి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వీధిలైట్లు లేక కొన్నిచోట్ల చీకటి మయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు డ్రైనేజీ కూడుకుపోయి మురికి నీళ్లు రోడ్లపై వచ్చి దుర్వాసన వస్తుందని అన్నారు. అదేవిధంగా సిసి రోడ్లు అక్కడక్కడ తవ్వి వాహనాలకు మనసులకు ర రాణిపోవడానికి ఇబ్బంది కలిగే విధంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే మిషన్ భగీరథ నీరు, బోర్ నీరు, వీధిలైట్లు, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంతన్ గౌరెల్లి గ్రామ శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, పార్టీ నాయకులు బట్టు జంగయ్య, కే.కుమార్, ఎస్ రవి, ఎస్ భాస్కర్ నాయక్,కాటిక విష్ణు, పోలేరాజు,కనక యాదయ్య, ఎర్ర వంశీ ,అలంపల్లి ప్రవీణ్ ,కనుక క్రాంతి ,ఈర్ల భానుప్రసాద్,పటాన్ అమ్జాద్ ఖాన్, ఈర్ల క్రాంతి ,పటాన్ మబ్బులు, కనక నరసింహ కనుక విష్ణు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గడ్చిరోలి -నారాయణ్ పూర్ సరిహద్దుల్లో ఎదురు కాల్పులు

### మహిళా మావోయిస్టుల తో సహా 4గురు మృతి

### ఆయుధాలు స్వాదీనం




ఖమ్మం, చింతూరు,(నేటి శుభోదయ): బస్తర్ - మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా, చతిస్గడ్ రాష్ట్రంలోని నారాయణ పూర్ జిల్లా సరిహద్దు సమీపంలో బుధవారం ఉదయం మావోయిస్టులకు భద్రతా దళాలకు ఎదురు కాల్పులు సుమారు 8 గంటలు పాటు కొనసాగాయి. గట్టాదళం, కంపెనీ నెంబర్ 10, గడ్చి హెూలీ డివిజన్ కు చెందిన ఇతర మావోయిస్టులు నారాయణపూర్ సరిహద్దుల్లో ఉన్నారని స్పెషల్ డిపార్ట్మెంట్ ద్వారా తెలుసుకున్న భద్రతా దళాలు కోబ్రా 60, సిఆర్పిఎఫ్,క్యూఏటి బృందాన్ని గాలింపు చర్యలు కోసం ఉన్నతాధికారులు ఆ ప్రాంతానికి పంపారు. ప్రాంతానికి చేరుకున్న భద్రతా దళాలు వాతావరణం సరిగా లేకున్నా బుధవారం ఉదయం ఎదురుపడ్డ మావోయిస్టులతో



ఎనిమిది గంటలపాటు కాల్పులు జరిపారు. ఎదురు కాల్పుల్లో మహిళా మావోయిస్టులు,ఒక మగ మావోయిస్టు మృతి చెందారు. ఎస్ ఎల్ ఆర్,303 రైఫిల్, ఇన్సాస్ నాలుగు ఆయుధాలను సంఘటనా స్థలం నుండి భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. దళంలోని మిగతా మావోయిస్టుల కోసం ప్రత్యేక బలగాలను అడవిలో ముమ్మరంగా చేపట్టానికి ఉన్నతాధికారులు పంపారు.

## పేరుకు పోయిన చెత్త..



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూర్ ప్రధాన రోడ్డు పక్కన చెత్తతో అస్తవ్యస్తంగా తయారైందని, చెత్త వల్ల దోమలు ఏర్పడి అనేక రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏన్కూరు మండల కేంద్రంలోని ఏ వీధిలో చూసినా మురుగు నీటిలో దోమలు . మరోవైపు అక్కడక్కడ భారీ చెత్త దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు కోతుల బెడద .గత కొంతకాలంగా డ్రైనేజీ సమస్యలు తీవ్ర రూపం దాల్చిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చెత్త ఉన్న ప్రాంతంలో దుర్గంధం రాజ్య మేలుతుందని,దీంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఏన్కూర్ ప్రధాన సెంటర్లో అక్కడక్కడ గుంతలు ఏర్పడి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని దీంతో తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు తెలిపారు.



కొందరు చిరు వ్యాపారస్తులు వేస్ట్ నీళ్లన్నీ రోడ్డుపై పోయటం వల్లే గుంతల కారణమవుతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏన్కూర్ మండల కేంద్రంలో బస్టాండ్ సౌకర్యం గాని సెంట్రల్ లైటింగ్ సౌకర్యం గాని లేకపోవటం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలన్నీ నాయకులు, అధికారులు పరిష్కరించి మండల కేంద్రంలో రూపురేఖలు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

## పోలీస్ ఇన్ ఫార్మర్ నేపంతో టీచర్ ను హత్య చేసిన మావోయిస్టులు








ఖమ్మం, చింతూరు, (నేటి శుభోదయ): పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లాలో ఒక టీచర్ ను మావోయిస్టులు గొడ్డలితో నరికి చంపారు. బార్సి లక్ష్మణ్ అనే టీచర్ గతంలోనూ పోలీస్ ఇన్ ఫార్మర్ గా పని చేస్తున్నారనే నేపంతో హత మార్చారు. గతంలో అనేక సార్లు వార్నింగ్ ఇచ్చినా మార లేదంటూ మావోయిస్టులు ఆరోపిస్తూ హత్య గావించారు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో జరిగింది. అధికారులు ఎవరు ఈ సంఘటనను ధ్రువీకరించలేదు.

# మామిడిగూడెం మహిళలపై తప్పుడు కేసులు పెట్టిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చెయ్యాలి

### న్యూ డెమోక్రసీనేత ముసలి సతీష్



చర్ల/భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు-28 (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని మామిడిగూడెం గ్రామస్తులు తాత ముత్తాతల నుండి పోడుభూమి సాగు చేసుకుని అందులో అనేక రకాల పంటలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ సంవత్సరం ఫారెస్ట్ అధికారులు వచ్చి ఈ భూమి మాది అని మామిడిగూడెం గ్రామస్తులు వేసిన పత్తి పంటలను మొత్తం ధ్వంసం చేసి దౌర్జన్యంగా పోడు భూములల్లో మొక్కలు వేసి ఆ మొక్కలను వాళ్ళ ఫారెస్ట్ గాడ్లతోనే పీకించి మామిడిగూడెం గ్రామస్తులే పీకారని ఏడుగురు అమాయకమైన ఆదివాసి గిరిజన మహిళల పైన తప్పుడు కేసులు పెట్టి వారిని జైలునిర్బంధానికి గురి చేశారు. తప్పుడు కేసులు పెట్టిన ఎఫ్ డి ఓ సుజాతను ఎఫ్ ఆర్ ఓ కమలను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరించకపోతే భద్రాచలం ఐటీడీఏ పీవో జోక్యం చేసుకొని ఈ సమస్య పరిష్కరించాలని లేనియెడల పిఓ ఆఫీస్ ముందు నిరాహార దీక్షలకు దిగాల్సి వస్తుందని సంఘటన జరిగి వారం రోజులు అవుతున్న పట్టించుకోవడంలేదని అమాయకమైన ఆదివాసీలను చేసి కళ్ళల్లో కారం కొట్టరని ఎఫ్ఆర్ఓ కమలని కర్రలతో కొట్టారని మొక్కలు పీకారని ఫారెస్ట్ అధికారులకు విధులకు ఆటంకం కలిగించారని తప్పుడు కేసులు పెట్టడం అనేది ఇది సిగ్గుచేటని ఆయన అన్నారు. ఆదివాసుల పైన ఫారెస్ట్ అధికారులు జాతి వివక్షత చూపిస్తున్నారని ఆదివాసీలు తాగుబోతులు వాళ్లు ఎందుకు పనికిరాని వాళ్ళు అని చెప్పి ఆదివాసులను తక్కువ చేసి మాట్లాడుతు జాతి వివక్షతని చూపిస్తున్నారని అసలు మామిడి గూడెం గ్రామస్తులు వేసుకున్న పత్తి పంటను మొత్తం ధ్వంసం చేసింది ఫారెస్ట్ అధికారులే సాక్షాలు కూడా ఉన్నాయి కానీ వారి పైన పోలీస్ అధికారులు కేసులు పెట్టరు మామిడిగూడెం గ్రామస్తులు మొక్కలు పీకారు అనంగానే సాక్షలు కూడా అవసరం లేదు. తక్షణమే ఏమి ఆలోచించకుండా అమాయకమైన ఆదివాసుల పైన కేసులు పెడతారు ఇదేనా ప్రజాస్వామ్యం అని ముసలి సతీష్ ప్రశ్నించ్చారు.. యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్న పంటను ధ్వంసం చేసిన కూడా ఈ పాలకులు మాత్రం నోరు మెదపడం లేదు. ఆదివాసీలు సాగుచేసుకునే పంటలోకి భూమిజోలికి వెళ్లోద్దని మంత్రులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు.పారెస్ట్ అధికారుల తీరు మాత్రం మారడం లేదు ఇప్పటికైనా ఆదివాసి సంఘాలు ముందుకు వచ్చి మామిడి గూడెం ఆదివాసీల పైన జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలని న్యూ డెమోక్రసీ పార్టీగా పిలుపునిస్తున్నాం. ఫారెస్ట్ అధికారులు ఇదే వైఖరి గనుక కొనసాగిస్తే ఖబర్దార్ మీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా ఆదివాసి ఉద్యమాలు ఈ చర్ల పోరుగడ్డ మీద నడిపిస్తామని చెప్పి సాహెూ బ్రతుకు సెంటు భూమి కూడా పోనీ ఇక్కడనే వ్యవసాయం చేస్తాం ఫారెస్ట్ అధికారులు మీ దిక్కు ఉన్నది చేసుకోండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెల్లం పెంటమ్మ,తెల్లం బుచ్చయ్య, రామకృష్ణ,కొమరం రామక్క, కారం నాగరత్నం, కారం రమాదేవి, కారం నాగమణి, కారం రాధా, కొమరం సీత తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి

### – ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రత తో లక్ష్య సాధనకు కృషి చేయాలి

### సోషల్ మీడియా కు పరిమితంగా చూడాలి

### మిషన్ వాత్సల్య పీఎం కేర్స్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాలు అందించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు



మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13 మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర 10 లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఇట్టి మొత్తం వారికి 23 సంవత్సరాల వయస్సు నిండగానే డ్రా చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇట్టి డబ్బును వృధా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధి కి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. కష్టం ఎప్పుడు వృధా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదని అన్నారు. కాలం ఎంతో విలువైనదని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదని అన్నారు. జీవితంలో ఇది సాధించాలన్న కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. జీవితంలో అప్ అండ్ డౌన్స్ సహజమని, ఒకే రోజు అన్ని మన దగ్గరకు రావని అన్నారు. తాను 3 సార్లు సివిల్స్ పరీక్షలు రాసిన ఫలితం రాలేదని, నిరుత్సాహం చెందక, ఎక్కడ పొరపాట్లు చేసాను అని దీక్షతో పొరపాట్లు సరిదిద్దుకొని ఐఏఎస్ అయ్యానని కలెక్టర్ అన్నారు. అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించానని అన్నారు.



పరాజయం నుండి, నిరంతర ప్రయత్నం తో విజయం వైపు సాగాలన్నారు. సోషల్ మీడియా నియంత్రణ తో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాడాలన్నారు. చదువును మించింది లేదని, కష్టపడి చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాలం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని, ఇప్పుడు కాలాన్ని వృధా చేసి, తర్వాత బాధపడితే ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాలం రీత్యా పిల్లలు ఎంతో ధనవంతులని, సోమరితనం వీడి, క్రమశిక్షణ తో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కల్గివుండాలని, డబ్బు ను పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. మంచిగా స్థిరపడి, ఉన్నత స్థానానికి చేరుకోవడమే, తల్లిదండ్రులకు మనం ఇచ్చే బహుమతి అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకం లు పిల్లలకు, కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ



అధికారిణి విష్ణు వందన, సంక్షేమ శాఖ అధికారులు, పిల్లలు, పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

### 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

### లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని, ఆగస్టు-28 (నేటిశుభోదయ): పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎరువుల చెక్ పోస్ట్, మంథని



మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని , సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. మంథని మున్సిపాలిటీ సంబంధించి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ



అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణంలో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గణపతి పండుగ సందర్భంగా పద్మశాలి సంఘం
## యజ్ఞోపవితాలు,కండువాలు సమర్పణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలో...గణపతి పండుగ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్,మహేశ్వరం మండలం శ్రీరామ్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి 21 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జడ్పాటి ఆంజనేయులు,రమేష్ కటకం,శ్రీహరి,సాక నారాయణ,గుర్రం శ్రీనివాస్,చెట్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.అలాగే మార్కండేయ పద్మశాలి సంఘం నుండి భీమనపల్లి వెంకటేష్,కంది బిక్షపతి,అంకం జగన్,పున్న వంశీ,కిట్టు తదితరులు హాజరయ్యారు.తరువాత, మన తెలంగాణ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ స్వామివారికి 51 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించడంతో పాటు,బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులకు ఈ కానుకను అందజేశారు.

## “అభినవ అంబేద్కర్ మహా జననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు...
### వికలాంగుల 18 వ ఆవిర్భావ దినోత్సవం




### వికలాంగుల పోరాట సమితి

నేటి శుభోదయ 28 ఆగస్టు పలనాడు జిల్లా దుర్గి : “పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం “ , దుర్గి మండలం, “ఓబులేసుని పల్లె” గ్రామంలో దుర్గి” మండలం “ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు” ఎండూరి నాగరాజు మాదిగ “ఆధ్వర్యంలో “ వి హ్ పి స్ “వికలాంగుల హక్కుల పోరాట సమితి “18 వ ఆవిర్భవ దినోత్సవాన్ని” ఘనంగా” నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి “ముఖ్య అతిథి” గా “కందుకూరి రమేష్ మాదిగ” “ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు” “పల్నాడు జిల్లా” హాజరవ్వడం జరిగింది. రమేష్ మాదిగ మాట్లాడుతూ ఈరోజు ఈ యొక్క “వికలాంగు హక్కుల పోరాట సమితి” “18వ ఆవిర్భావ దినోత్సవం” జరుపుకోవడం చాలా సంతోషకరమని అలాగే 19వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా “వికలాంగులందరికీ “పద్మశ్రీ “మంద కృష్ణ మాదిగ”గారి తరపునుంచి” ప్రత్యేక ధన్యవాదాలు” తెలియజేశారు. మరియు 18 సంవత్సరాల నుంచి “కృష్ణ మాదిగ” గారు వికలాంగుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రతి ఒక్కరికి కూడా గతంలో 200 రూపాయల నుంచి ఈరోజు 6000 రూపాయలు” పింఛన్ “ తీసుకుంటున్నాము అంటే అది కేవలం కృష్ణ మాదిగ గారి పుణ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే వికలాంగులకు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చి వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడుతున్నారు అంటే అది కృష్ణ మాదిగ గారు ఇచ్చినటువంటి ధైర్యం. అని ఆయన అన్నారు. అలాగే” ఈ నెల 9 వ” తారీఖున” హైదరా బాద్ “జరిగే “వికలాంగుల మహాగర్జన “సభకు” దుర్గి మండలం “నుంచి వేలాదిమంది “వికలాంగులు” తరలి వెళ్లిఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. “తరువాత కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగులు దుర్గం విజయ్ కుమార్ మారెపోగు రాములు కొమ్ము సైదులు విజయ్ అక్కయ్య మిరియాల నాగరాజు కొమ్ము లక్ష్మయ్య కుంటి దానియేలు కంభంపాటి దుర్గం అబ్రహం ఎండురి నాగరాజు కందుకూరి అభిషేకం రాయపాటి చందు చాట్ల చిన్నోడు అజయ్ తదితరులు పాల్గొన్నారు. జై మంద కృష్ణ మాదిగ




### ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



**(నేటి శుభోదయ):** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం లో ‘ప్రజాదర్బార్’ నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## శివశక్తి బస్సు షెల్టర్ ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు..
### శివశక్తి లీలా - అంజన్ ఫౌండేషన్ సౌజన్యంతో






నేటి శుభోదయ 28 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని నరసరావుపేట రోడ్డు షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు, ఆయన తనయుడు శివశక్తి ఫౌండేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల హరీష్ - సత్య కృష్ణ దంపతులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రజల ప్రయోజనార్థం శివశక్తి ద్వారా బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫౌండేషన్ డైరెక్టర్ హరీష్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు జీవి ఆంజనేయులు - లీలావతి గార్లు స్థాపించిన శివశక్తి ఫౌండేషన్ ద్వారా 25 ఏళ్లగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని, తల్లిదండ్రుల ఆశయ సాధనలో అదే బాటలో పయనిస్తూ తాము ఫౌండేషన్ ద్వారా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జి డి సి సి బి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం హెడ్ క్వార్టర్ ని మార్చడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వం..

### కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్
### మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఏ ఒక్క గవర్నమెంట్ ఆఫీసును తీసుకెళ్లనివ్వం
### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్..




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో చంద్రయ్య ముదిరాజ్ మాట్లాడుతూ :- మహేశ్వరం నియోజక వర్గం కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ గత 30 సంవత్సరాల నుండి నడుస్తుంది.. అట్టి ఆఫీసును కొంతమంది సొంత ప్రయోజనాల కోసం మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసి ఎట్టి పరిస్థితుల్లో కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మహేశ్వరం హెడ్ క్వార్టర్ లోనే ఉండాలి.. మంఖాలలో వేద్దాం అనుకోవడం కరెక్ట్ కాదు అందరు కూడా పార్టీలకతీతంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను హెడ్ క్వార్టర్ లోనే కొనసాగించడానికి సహకరించాలని తెలియజేస్తున్నాను... గత ప్రభుత్వ ఆయాయంలో మహేశ్వరం శాసన సభ్యురాలు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి కృషితో సిరిగిరిపురం రెవిన్యూ పరిధిలోని 113 సర్వే నంబర్ లో 1-10 గుంటలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు కేటాయించడం జరిగిందదానికి నిదర్శనం ఇక్కడ రెవెన్యూ అధికారులు స్థాపించిన బోర్డు నిదర్శనం దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కూడా ఉంది.. ఇదంతా దృష్టిలో ఉంచుకొని పాలకులు గానీ అధికారులు గానీ ఆల్ పార్టీ లీడర్స్ గానీ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇక్కడే నిర్మించడానికి సహకరించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా మంఖాల్ కు తరలిస్తే ఊరుకునేది లేదు.. మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఒక్కొక్కటిగా ఆఫీసులను తరలించి హెడ్ క్వార్టర్ కు ఉనికి లేకుండా చేసే పని జరుగుతుంది అది ఒప్పుకొనే ప్రసక్తే లేదు ఎట్టి పరిస్థితుల్లో హెడ్ క్వార్టర్ లో అన్ని ఆఫీసులో ఉండాల్సిందే అందుకు అందరు కూడా సహకరించాల్సిందే ఈ విషయంలో అధికారులు గానీ పొలిటికల్ లీడర్స్ గానీ ఎట్టి పరిస్థితుల్లో సహకరించాల్సిందే సహకరించకపోతే న్యాయబద్ధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము.. అలాగే ప్రభుత్వానికి సలహా సూచన మా డిమాండ్ కూడా.. సహకరించని యెడల న్యాయస్థానాలు, చట్టాలు ఉన్నాయి వాటన్నింటినీ ఉపయోగించుకుంటాం ఏ ఒక్క ఆఫీసును కూడా మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుంచి తీసుకెళ్లనివ్వం... ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ , గ్రామ శాఖ అధ్యక్షులు దిద్దు కృష్ణ యాదవ్, ఎం.ఏ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల సమగ్ర అభ్యున్నతే నా లక్ష్యం

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
### మండల పరిషత్, పంచాయతీరాజ్ అధికారులతో... సమీక్షా సమావేశమైన ఎమ్మెల్యే
### గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించిన ఎమ్మెల్యే
### పారదర్శకంగా పెన్షన్ల రీ వెరిఫికేషన్ నిర్వహించండి



గుడివాడ ఆగస్టు 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక టిడిపి కార్యాలయంలో రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల మండల పరిషత్ మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం గ్రామాల వారీగా స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనుల అంచనాలు రూపొందించి తదుపరి సమావేశంలో తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు. నియోజకవర్గంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికార యంత్రాంగ సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు. ఎన్. ఆర్. జి. ఎస్, జిల్లా పరిషత్ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు లక్ష్యాలకు అనుగుణంగా సాగుతున్నాయన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా గ్రామాల వారీగా అభివృద్ధి పనుల అంచనాల రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ పెన్షన్ వస్తుందని, ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. రీ వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించేలా అధికారులకు స్పష్టమైన సూచనలు చేసినట్టు ఆయన తెలిపారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే ప్రజలు ప్రజా వేదిక కార్యాలయం దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. గుడ్లవల్లేరు ఎంపీడీవో ఇంచార్జ్ మహమ్మద్ ఇమ్రాన్, నందివాడ ఎంపీడీవో మల్లీశ్వరి, గుడివాడ ఎంపీడీవో విష్ణు ప్రసాద్, పంచాయతీరాజ్ డిఇ రవి, పంచాయతీరాజ్ ఏఈలు సూరిబాబు, గుడ్లవల్లేరు నాగేశ్వరరావు, తదితర అధికారులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## అధికారులల్లో మార్పు వచ్చేది ఎప్పుడు ...
## గ్రామానికి రోడ్డు వచ్చేది ఎప్పుడు

### కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు పట్టించుకోని అధికారులు
### గత పది సంవత్సరాల నుండి పట్టించుకోని అధికారులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు మార్గాన వెళ్లాలంటే గ్రామస్తులకు చుక్కలు చూసినట్లుగానే ఉంది రోడ్లపై కంకర పైకి తేలి మూలమలుపుల దగ్గర బైకులపై కింద పడుతున్నప్పటికీ ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోని అధికారులు ముఖ్యంగా.. ఎమ్మెల్యే దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినప్పటికీ గత పది సంవత్సరాల నుండి ఇప్పటివరకుపరిష్కారం దొరకకపోవడంతో.. గ్రామస్తులు.. ఇకనైనా అధికారులు పట్టించుకోని వెంటనే రోడ్డు మనమత్తులు చేయాలని కోరుతున్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా పట్టించుకోకపోవడంతో... గ్రామస్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మహేశ్వరం కందుకూర్ మధ్యలో... ఫ్యూచర్ సిటీ ఉంది అంటూ ఎంతో గొప్పగా చెప్పుకునే... గ్రామాలకు ఆనుకొని ఉన్న రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో.. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని శాశ్వత పరిష్కారం చూపిస్తారని గ్రామస్తులు వేడుకుంటున్నారు



## తుఫాన్ నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి - ఎమ్మెల్యే జారె



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** దమ్మపేట మండలం పరిధిలో గల అంకంపాలెం పట్వారిగూడెం దమ్మపేట నెమలిపేట ఆసన్నగూడెం గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం పర్యటించారు.గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల వలన పొంగి ప్రవహిస్తున్న వాగులు కాలువలు లోతట్టు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రజల ప్రాణాలు ఆస్తులు కాపాడటమే ముఖ్యమని అవసరమైతే పరిస్థితులను గమనించి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు విద్యుత్ తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు నియోజకవర్గ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని అధికారులను లేదా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో పరీక్షలు వాయిదా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 26(నేటి శుభోదయ): విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో 29 -8-2025, 30-8-2025 న జరగాల్సిన పీజీ/బీఎడ్/ ఎమ్మెడ్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాల కారణంగా వాయిదా పడిన పరీక్షల నిర్వహణ తేదీలను తదుపరి ప్రకటిస్తామన్నారు.

### గుంటూరు నగర పాలక సంస్థలోని కౌన్సిల్ సమావేశ మందిరం నందు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గారి అధ్యక్షతన జరిగినది





నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగర పాలక సంస్థలోని కౌన్సిల్ సమావేశ మందిరం నందు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గారి అధ్యక్షతన జరిగిన





సాధారణకౌన్సిల్ సమావేశము నందు పలువురు ప్రజా ప్రతినిధులు పలు ప్రజా సమస్యల పై మరియు ఆఫీస్ వారి ప్రియాంబుల్స్ (అభివృద్ధి పనుల నిర్వహణ) పై సుదీర్ఘంగా చర్చించి, అభివృద్ధి పనులకు ఆమోదం తెలుపుట జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే లు మొహమ్మద్ నసిర్ , గల్లా మాధవి , బూర్ల రామాంజనేయులు , కమిషనర్‌బిపులిబిశ్రీనివాసులు ,ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ,డిప్యూటీ మేయర్ షేక్ సజీల , వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు,నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## కురుస్తున్న వర్షాలకు మణికొండలో రోడ్లనీ ద్వంసం వాటికి మరమ్మతులు చేపట్టాలి



రాజేంద్ర నగర్,ఆగస్టు 28(నేటి శుభోదయ): మణికొండ పురపాలక సంఘ పరిధిలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న కారణంగా రోడ్ల పరిస్థితి దారుణముగా అయిన దరిమిలా కొన్ని చోట్ల గురువారం మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పరిశీలించడం జరిగిందన్నారు.ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ పక్కగా లైటె అండ్ లైట్ వరకు ఉన్న భాగ్యలక్ష్మి కాలనీ రోడ్డు చాలా చోట్ల గతుకుల మయంగా మారడం,ముఖ్యంగా ఈ మధ్యకాలంలో వేసిన నాసిరకం డ్రైనేజీ కవర్లు కుంగి వాహన దారులకు ఇబ్బందిగా మారింది.ఈ రోడ్లో రెండు పక్కల నుంచి వర్షపు నీరు వచ్చి రోడ్డు మధ్య ప్రాంతంలో నిలుచుట కారణంగా స్థానికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది.వర్షపు నీరు పోవుటకు సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయమని పలుమార్లు స్థానికులు కోరినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం పరిపాటిగా మారిందని.పంచవటి కాలనీ మెయిన్ రోడ్డు కూడా గతుకుల మయంగా మారింది.లాంకో హిల్స్ 132 కే.వీ సబ్ స్టేషన్ దగ్గర నుంచి లక్ష్మీ నగర్ లో నూతనంగా నిర్మించిన రోడ్డు వరకు రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైంది.పరిణామంగా పాదచారులకు వాహనదారులకు ఈ రోడ్డులో ప్రయాణం నరకం చూపిస్తున్నది.ఇక ఈ రోడ్డులో భారీ వాహనాలు తిరుగుతున్న కారణంగా వాహన దారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.కావున మున్సిపాలిటీ వారు తక్షణమే స్పందించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ,గుట్టమీద నరేందర్,యాలాల కిరణ్,షేక్ అరీఫ్ మొహమ్మద్,సుమన్, ప్రవీణ్, బాబురావు,దస్తగిరి మొదలగు వారు పాల్గొన్నారు.



## కొత్తూరు గ్రామ కురుమ సంఘం అధ్యక్షునిగా.. రవితేజ

### కందుకూర్ కురుమ సంఘం అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమ ఆధ్వర్యంలో ఏకగ్రీవం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొత్తూరు గ్రామంలో... నూతన కురుమ గ్రామ సంఘం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజ కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి.. గ్రామంలో కురుమ సంఘం నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎగిడి సత్తయ్య కురుమ మరియు కందుకూర్ కురుమ సంఘం అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమ ఆధ్వర్యంలో... గ్రామ కురుమ సంగం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా దయ్యాల అనిల్ కుర్మా మరియు దయ్యాల సురేష్ కుర్మా ప్రధాన కార్యదర్శిగా దయ్యాల శివకుమార్ కురుమ కోశాధికారిగా శంకర్ చెన్నయ్య కురుమ కార్యవర్గ సభ్యులుగా... దయ్యాల ప్రశాంత్ దయ్యాల మధు దయ్యాల సతీష్ దయ్యాల శివశంకర్ సలహాదారులుగా.. దయ్యాల నరసింహ పెద్ద కురుమ దయ్యాల రమేష్ కురుమ దయ్యాల శ్రీనివాస్ కురుమ దయ్యాల శ్రీకాంత్ కుర్మా దయ్యాల తిరుపతి కురుమ దయ్యాల ప్రశాంత్ కుర్మా దయ్యాల శేఖర్ కురుమ లను సంఘం ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కురుమ సంఘం అధ్యక్షుడు ఎగిడి జగదీష్ కురుమ మాజీ సర్పంచ్ ప్రభాకర్ టి ఎన్ ఎస్ ఎఫ్ కందుకూరు మండల అధ్యక్షులు దయ్యాల శ్రీకాంత్ తదితరులు నాయకులు పాల్గొన్నారు చిన్న మూతి రవితేజ మాట్లాడుతూ... నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ దొడ్డి కొమరయ్య ఆశయాల కోసం పోరాడుతానని కురుమ సంఘం అభివృద్ధి కొరకై పోరాడుతానని తెలియజేయడం జరిగింది

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



మంథని /అంతర్గాం, ఆగస్టు-28 (నేటిశుభోదయ): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,సీపీ అంబర్ కిషోర్ ఝా, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టునిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## నిజామాబాద్ జిల్లా దర్పల్లి,సిరికొండ మండలాలు జలదిగ్బంధనం

### భారీగా ఆస్తి,పంట నష్టం
### కొండూరు బ్రిడ్జి నీటి ఉధృతికి గల్లంతు
### జల దిగ్బంధనంలో పలు గ్రామాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: ఆగస్టు28(నేటి శుభోదయ): గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకి నిజామాబాద్ జిల్లా జలదిగ్బంధనంలో చిక్కుకుంది.జిల్లా కేంద్రంలో పలు కాలనీలు జలమయమయ్యాయి. హుటా హుటిన మునిసిపాలిటీ అధికారులు తక్షణ సహాయక చర్యలు చేపట్టారు.అదేవిధంగా దర్పల్లి,సిరికొండ మండలాలలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.సిరికొండ మండలంలోని కప్పల వాగు ఉధృతంగా ప్రవహించడంతో గడ్కోల్, తూంపల్లి,తాళ్ల రామడుగు,కొండూరు,పెద్ద వాల్గోట్,చిన్న వాల్గోట్ గ్రామాలు జలమయం అయ్యాయి.కొండూరు గ్రామంలో గత బి ఆర్ ఎస్ హయాంలో నిర్మించిన హై లెవెల్ వంతెన నీటి ధాటికి గల్లంతయింది.వందల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లింది.వాగు పరివాహక ప్రాంతానికి దగ్గరగా గ్రామాలు ఉండడంతో ఇళ్లలోకి వరద నీరు రావడంతో ప్రజలు భయాందోళనలో చుట్టుపక్కల గల డాబా ఇండ్ల పైకి చేరుకొని సహాయం అందించాలని అర్థించడం బాధాకరం.గత వంద సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు ఇలాంటి అతివృష్టి ఎన్నడూ జరగలేదని ఇంతలా గంగమ్మ తల్లి ఆగ్రహించడంతో ప్రజలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ధర్పల్లి మండలం లోని హొన్నాజీపేట్ గ్రామంలోని ముత్యాల చెరువు తెగిపోవడంతో వాడీ గ్రామం పూర్తిగా జలమయమైపోయింది.ఇళ్లలోకి వరద నీరు చేరడంతో పురాతన ఇల్లులు కూలే దశకు చేరాయని,తమను రక్షించాలని సోషల్ మీడియాలో వీడియోలు పంపడంతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి,జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.సాయి చైతన్య లు ముంపు ప్రాంతాలను పర్యటించి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.విద్యుత్,వైద్యం అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు.గతంలో ఎన్నడూ చూడని విధంగా ప్రళయం రావడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు.





## డ్రాఫ్ట్ ఓటర్స్ జాబితా సిద్ధం - ఎంపీడీవో శశికళ



మంథని, ఆగస్టు-28 (నేటిశుభోదయ): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీచేసిన 2వ ఆర్డినరి గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ - సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ ఎలక్షన్స్ పోలింగ్ స్టేషన్స్ , గ్రామ పంచాయతీల వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఓటర్స్ జాబితాలను మండల ప్రజా పరిషత్ మంథని కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ పబ్లిష్ చేయడం జరిగినది. వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఓటర్స్ లపై ఏదైన సందేహముల కొరకు మండల ప్రజా పరిషత్ మంథని కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా కోరారు.

## నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల్లో ప్రజల ప్రాణాలను రక్షించాలి - ఆశన్నగారి జీవన్ రెడ్డి

### హెలికాప్టర్ పంపి వరద బాధితులను తక్షణమే రక్షించాలని డిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 28(నేటి శుభోదయ): నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల్లో ప్రజల ప్రాణాలను,ఆస్తులను రక్షించాలని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిజామాబాద్ జిల్లాలో 44 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైందని,ఇది చాలా ఆందోళన కలిగించే విషయం అని ఆయన అన్నారు.ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజంపేటలోని గిరిజనులు,నిజాంసాగర్‌లోని బొగ్గ గూడిసెలో కూలీలు వరదల్లో చిక్కుకున్నారని తెలిపారు.వారిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే హెలికాప్టర్‌ను పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుజాగ్రత్తగా వాతావరణ పరిస్థితులను అంచనా వేసి అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేవారని ఆయన గుర్తుచేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని గూండ్లచెరువు, కుద్వాన్‌పూర్ చెరువులు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని,వంతెనలు కూడా తెగిపోయాయని జీవన్ రెడ్డి తెలిపారు.ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు,చెరువులు,ప్రాజెక్టుల వద్దకు వెళ్లవద్దని ఆయన సూచించారు.రాత్రి వేళల్లో రోడ్లపై ప్రయాణించడం మానుకోవాలని, నిన్న కామారెడ్డి సమీపంలో 12 గంటల పాటు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు.ఇందల్వాయి రోడ్డుతో పాటు నాగ్‌పూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై కూడా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. పరిస్థితిని సమీక్షించి ప్రజల ప్రాణాలను,ఆస్తులను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లను ఆయన కోరారు.పెర్కిట్,చేపూర్ వంటి చెరువులను కూడా పర్యవేక్షించాలని వీడీసీ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే ఆర్మూర్ డీఎస్పీ,ఏసీపీ,సీఐలతో సహా పోలీసు యంత్రాంగం రోడ్లపై పర్యవేక్షణ చేసి ప్రజలకు రక్షణగా నిలవాలని కోరారు.వర్షాల కారణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు,ఆర్మూర్ ఏరియా ఆసుపత్రి వైద్యులకు ఆయన సూచించారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు,గ్రామ శాఖ అధ్యక్షులు కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి,ప్రజలకు తగిన సహాయక చర్యలు అందించాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రజలందరూ సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని,అవసరమైతే సహాయం కోసం తక్షణమే అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సీ.పీ సాయి చైతన్య తో కలిసి వరద ఉధృతిపై సమీక్ష
### ముంపు ప్రాంతాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 28(నేటి శుభోదయ) : రానున్న 48 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు.పట్టణాలు, గ్రామాలు,తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని,ఎక్కడ కూడా ఏ చిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఉదయం నుండి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించారు.ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడెక్కడ చెరువులు,కుంటలు,వాగులు తెగిపోయాయి, ముంపునకు గురైన నివాస ప్రాంతాలు,దెబ్బతిన్న రోడ్లు,పడిపోయిన విద్యుత్ స్తంభాలు,కొట్టుకుపోయిన ట్రాన్స్ఫార్మర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ,క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు.వరద ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న గ్రామాలు,తండాల ప్రజలను హుటాహుటిన పునరావాస కేంద్రాలకు,సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ,ప్రజలను కూడా మైకుల ద్వారా అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు.విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన గ్రామాలలో తక్షణమే విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ,క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని,ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు.రానున్న 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున,అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు.ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం,మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,చేపల వేట,ఈత కోసం చెరువులు, కాలువలు,రిజర్వాయర్లలోకి దిగకుండాకట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా జేసీబీలు,ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాల నిమున్సిపల్‌కమిషనర్లను, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బీ,ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు వరద పరిస్థితిపై సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు.తెగిన విద్యుత్ వైర్ల సమీపంలోకి ప్రజలు వెళ్ళకుండా చూడాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని,లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ,భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## గుంటూరు పశ్చిమలో ఆకతాయితనానికి చెక్ పెట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

### గంజాయి బ్యాచ్ పై ఉక్కుపాదం మోపిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళల భద్రతను కాపాడడమే లక్ష్యంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరొకసారి తన కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని రెడ్డి కాలేజీలో గంజాయి సేవిస్తూ మహిళలు, యువతులను వేధిస్తున్న ఆకతాయిలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఉక్కుపాదం మోపారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గళ్ళా మాధవి తక్షణమే స్పందించి, స్వయంగా రెడ్డి కాలేజీ వద్దకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అక్కడే పోలీసు ఉన్నతాధికారులను పిలిపించి మూడు మంది ఆకతాయిలను అదుపులోకి తీసుకునేలా చేసి, విద్యార్థులు, మహిళలు భయాందోళనలలో ఉండకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా నగరంలో గంజాయి వ్యసనం పెరుగుతున్న దృష్ట్యా పెట్రోలింగ్‌ను మరింతగా పెంచాలని, గంజాయి అమ్మకందారులను గుర్తించి కట్టడి చేయాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ చోటు చేసుకోకుండా సమగ్ర పర్యవేక్షణ చేయాలని పోలీసు విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. “ప్రజల భద్రత, యువత భవిష్యత్తు నాశనం చేయబోయే గంజాయి మాఫియాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. మహిళలు, యువతులు భయపడకుండా జీవించే వాతావరణాన్ని కల్పించడం నా ప్రథమ కర్తవ్యం” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి, ఆకతాయితనానికి చెక్ పెట్టే కఠిన చర్యలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి చర్యలను స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## స్త్రీ శక్తి విజయోత్సవ సభను జయప్రదం చేయండి

### - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల నేటి శుభోదయ ఆర్సి ఇన్చార్జి ఆగస్టు 28: మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఒక ప్రకటనలో, స్త్రీశక్తిపథకాన్ని విజయ వంతంగా అమలు చేసిన సందర్భంగా కారంపూడి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి మహిళలతో నిర్వహించే విజయోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 29 శుక్రవారం ఉదయం10 గంటలకు కారంపూడి ఆర్ అండ్ బంగ్లా ఎదురుగా జరిగే ఈ సభకు నియోజకవర్గంలోని మహిళలందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పవిత్ర మదీనా లో ఉమ్రా యాత్రికుల పర్యటన శుభ సూచకం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ మానవాళి ఆఖరి ప్రవక్త మహమ్మద్ ( స ) పుట్టినరోజు సెప్టెంబర్ 5 తేదీ మన దేశంలో కాగా సౌదీ అరేబియా దేశంలో ఒకరోజు ముందుకు నాలుగవ తేదీ ఆయన పుట్టినరోజు , నేడు హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ ద్వారా బయలుదేరిన ఉమ్రా యాత్రికుల బృందం ప్రవక్త పుట్టినరోజు నాడే పవిత్ర నగరం మదీనా లో పర్యటించనుండటం శుభసూచకమని వై . కే. టూర్స్ అండ్ ట్రావెల్స్ స్పెషలిస్ట్ ఉమ్రా అండ్ హజ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ అబ్దుల్లా అన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టు నుండి మి లా దుల్ నబీ ( మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు ) సెప్టెంబర్ 4వ తేదీ కాగా అదే రోజు ఈ ఉమ్రా యాత్రకు బృందం ఆయన పుట్టిన పవిత్ర ప్రదేశం మదీనాలో పర్యటించనుండటం శుభసూచకం , ఈ సందర్భంగా చెప్పిన విధివిధానాలను యాత్రికులు తప్పనిసరిగా అనుసరించాలని ఆకాంక్షించారు. మక్కా మదీనా లో యాత్రికులు ఆయా ప్రదేశాల పవిత్రతను కాపాడుతూ , విధి విధానాలను అనుసరిస్తూ మన దేశం ,మన రాష్ట్రం, ప్రపంచ మానవాళి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. 25 సంవత్సరాల తమ సర్వీసెస్ యాత్రికుల పర్యటన కు సేవా దృక్పథంతో తక్కువ ధరలో ఏర్పాట్లు చేస్తుందన్నారు. తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ సర్వీసెస్ ఉమ్రా , హజ్ యాత్రలకు ప్రత్యేక శ్రద్ధతో సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. తవాఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ నుండి మరో బృందం ఉమ్రా యాత్రకు బయలుదేరింది. ఈ సందర్భంగా నిర్వాహకులు హాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొని , యాత్రికులకు శుభాకాంక్షలు ప్రకటించారు.



## బషీరాబాగ్ ఘటన జరిగి 25 సంవత్సరాలు

### అలనాటి అమరవీరులకు అఖిలపక్ష ఆధ్వర్యంలో ఘన నివాళి



మాచర్ల రేటు శుభోదయం ఆర్ సి ఇంచార్జ్ ఆగస్టు 28: 20 ఏళ్ల క్రితం టిడిపి ప్రభుత్వంలో హైదరాబాద్ బషీరాబాద్ లో విద్యుత్ ఛార్జీలు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తున్న కార్యకర్తల పైన పోలీసు వారు కాల్పులు జరిపితే ఆ కాల్పుల్లో ముగ్గురు అమరవీరులు చనిపోవడం జరిగింది చనిపోయిన వారిలో విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి,రామకృష్ణ ఆ యొక్క చనిపోయిన వారికి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో అంబేద్కర్ పార్క్ వద్ద అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన అఖిలపక్ష నాయకులు సి పి ఐ పట్టణ సహాయ కార్యదర్శి నర్రా రంగస్వామి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అన్నారు అధికారంలోకి వచ్చినప్పుడు మళ్ళీ అవే స్మార్ట్ మీటర్లు పెట్టాలని సన్నాహాలు చేస్తున్నారు ఇలాగే కొనసాగితే ప్రజా పోరాటాలు ఉద్యమిస్తామని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఎం సి పి యు డివిజన్ కార్యదర్శి ఎం నాగేశ్వరావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి బండ్ల మహేష్, జె బి పి పార్టీ అధ్యక్షులు జెట్టిపాలెం వెంకటేష్, సిపిఐ సహాయ కార్యదర్శి నర్రా రంగస్వామి ఎలకపాటి ఆనందరావు కడియం చారమ్మ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం



తిరుమలాయపాలెం ఆగస్టు 28 ( నేటి శుభోదయ): విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన విద్యుత్ అమరవీరులైన సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు పద్మనాభుల సుధాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొమ్ము శ్రీను మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో సాగిన మహా ఉద్యమంలో భాగంగా పోలీసు మూకలు జరిపిన కాల్పుల్లో భాగంగా సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డిలు కాల్పుల్లో వీరమరణం పొందారని వారి త్యాగం ఎన్నటికీ వృధా కాదని ఫలితంగానే విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు గడగడాల ఆడాల్సిన పరిస్థితి వచ్చిందని మీ ఆశయ సాధన కోసం ఎర్రజెండా బాటలో పయనిస్తామని మీ ఆశయాలను ముందుకు తీసే పోతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్, బొడ్డు లక్ష్మీనారాయణ ,సొంటి వెంకటేశ్వర్లు ,పిడియాల రామారావు ,జాలా కన్నయ్య, కే శంకర్, రేపాకుల భద్రం, గోపాలకృష్ణ, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

## మానసిక వ్యాధితో బాధపడుతూ బ్రిడ్జిపై నుండి దూకి యువకుడు ఆత్మహత్య.!

### గురువారం ఉదయం యువకుడు మృతదేహం లభ్యం.!





తిరుమలాయపాలెం,ఆగస్టు28 ( నేటి శుభోదయ): మానసిక వ్యాధితో బాధపడుతూ బ్రిడ్జిపై నుండి దూకి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు, మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలం, వీరారం గ్రామానికి చెందిన సిద్ధముల.ఆదెమ్మ తన చిన్న కుమారుడు మునేష్ (25) మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని, తన పెద్ద కొడుకు, కోడలుతో కలిసి మంగళవారం సాయంత్రం సుమారు 09 గంటల సమయంలో వారి ఆటోలో చిలకోడుపాడు గ్రామంలో ఓ భూత వైద్యుడు వద్దకు తీసుకెళుతున్న క్రమంలో రాకాసి తండా బ్రిడ్జి సమీపానికి రాగానే రోడ్డుపై గుంతలు,బురద ఉన్నందున ఆటో నెమ్మదిగా వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా మునేష్ ఆటోలోనుండి కిందకు దూకి వెంటనే బ్రిడ్జిపై నుండి ఏటిలోకి దూకి ఆత్మహత్య కు పాల్పడినట్లు వారు తెలిపారు.కుటుంబ సభ్యులు యువకుడి ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నించిన రాత్రి సమయం కావడంతో అతడి ఆచూకీ లభించలేదు.! గురువారం గ్రామస్తులతో కలిసి సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ఆ యువకుడి మృతదేహాన్ని గుర్తించలేకపోయారు. మరుసటి రోజు గురువారం ఉదయం మృతదేహం లభ్యం కావడంతో మృతుడి అన్నయ్య ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## సిపిఎం నాయకుడు రామనబోయిన ముత్తయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



తిరుమలాయపాలెం ఆగస్టు 28 ( నేటి శుభోదయ): మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు రామనబోయిన ముత్తయ్య 95 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు ముత్తయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మృతునికి ఇద్దరు కుమారులు రామన్న బోయిన వెంకటేశ్వర్లు రామనబోయిన రవి కుమార్తె రమణ కలరు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు సీనియర్ న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్, పద్మనాభుల సుధాకర్, కాంపాటి బాబురావు, దొండేటి నిర్మల్ రావు, పప్పుల ఉపేందర్ ,పిట్టల పాపారావు, పప్పుల చిన ఉపేందర్, సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి పులు గుజ్జు వెంకటస్వామి, వడ్లమూడి వెంకన్న బి ఆర్ ఎస్ మండల నాయకులు, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జ్ఞాన సమాజం కోసం పాటు పడే స్వేరో సైన్యం

### స్వేరో కోర్ రాష్ట్ర చీఫ్ బాబు నాయక్ గారు



**ఖమ్మం(నేటి శుభోదయ):** రాష్ట్రవ్యాప్తంగా సుశిక్షితులైన వారియర్స్ స్వేరో కోర్ సైనికులను తయారు చేస్తామని రాష్ట్ర స్వేరో కోర్ చీఫ్ కమాండర్ బాబు నాయక్ గారు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పట్టణ కేంద్రంలో న్యూ ప్రశాంతి హాస్పటల్ రోడ్డు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, స్వేరో కోర్ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వేరో కోర్ చీఫ్ బాబు నాయక్ హాజరై మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాసదానా కోసం గ్రామాల్లో ఉన్నటువంటి యువకులు క్రమశిక్షణకు దూరమవుతున్నటువంటి బహుజన జాతి అభ్యున్నత కోసం స్వేరో కోర్ అనేది ఒక క్షేత్రస్థాయిలో పని చేయడం జరుగుతుంది మద్యానికి గుట్కా లాకు పాన్ పరాకులకు బానిస అయినటువంటి యువతి యువకులను మంచి మార్గదర్శకంలో తీసుకవెళ్లడం కోసమే స్వేరో కొర్ పనిచేయడం జరుగుతుంది రాష్ట్రంలో స్వేరో సైన్యాన్ని తయారు చేయుటకు స్వేరో కోర్ నిర్మాణం కోసం 33 జిల్లాలు పర్యటించి సమసమాజం కోసం పాటుపడే స్వేరో వారియర్స్ ని తయారు చేసే క్రమంలో ఖమ్మం జిల్లాకు రావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కో కన్వీనర్ ప్రసాద్ , సీనియర్ స్వేరో నాయకులు బండ్ల నాగేశ్వరావు,జిల్లా అధ్యక్షులు మొండితోక ఈదయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి అయిలపోగు.వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు ఇనపనూరి. వెంకటేష్,ఇండ్ల. మహేష్, తగరం శ్రీకాంత్, కోశాధికారి రామన్ ,జిల్లా అధికార ప్రతినిధి కస్తల కిరణ్ , ఈసీ మెంబర్ షేక్. సుభాని, కొంద్రు.రామచంద్రుడు ,,శివాజీ స్వేరో, నాగలక్ష్మి,అనిత, గోపి చందు,ఉద్దాండు, గౌతమ్, తరుణ్, విష్ణు, నర్సింహా రావు, సీనియర్ స్వారోస్ బండల నాగేశ్వర్ రావు స్వేరోస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలమంతటా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు



పులిచెర్ల, ఆగష్టు 28,(నేటి శుభోదయ) :మండలంలోని పోశంవారి పల్లి, దేవళంపేట, మతుకువారిపల్లి, కురవపల్లి గ్రామాలలో వినాయక చవితి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. వినాయక విగ్రహాల వద్ద భక్తులు కొబ్బరికాయలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. వినాయక విగ్రహాల మండపాలను అతి సుందరంగా విద్యుత్ దీపాలంకరణతో అందంగా ముస్తాబు చేశారు.

## రాయగూడెంలో పలు కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



**నేలకొండపల్లి, ఆగస్టు 28(నేటి శుభోదయ):** మండలం లోని రాయగూడెం లో పలు కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గురువారం మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి సమక్షంలో నంబూరి రామారావు ఆధ్వర్యంలో 60 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. వీరికి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న %×% కాలంలో మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, నంబూరి రామారావు, కోసూరి సత్యనారాయణ, బైరు లక్ష్మీనారాయణ, బోయిన కృష్ణయ్య, -నంబూరి నరేందర్, లక్క తిరపయ్య. బ్రహ్మం. సురేష్, సారధి, రాంబాబు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ



**నేలకొండపల్లి, ఆగస్టు 28(నేటి శుభోదయ):** మండలపరిలోని మంగ్రాజుపల్లి లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు 18 మందికి మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు... రాష్ట్రంలో గుడిసె లేని గ్రామాలు గా ప్రభుత్వం తీర్చిదిద్దేందుకు చర్యలు -తీసుకుంటుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు అన్ని రంగాలలో అభివృది పరుగులు తీసుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, వెంకన్న, అప్పారావు, కడియాల నరేష్, కన్నయ్య, వజ్జా శ్రీనివాస్, తుమ్మా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిన రాళ్ల బంధం.... నిలిచిన రాకపోకలు

### పట్టించుకోని అధికార యంత్రాగం...



**నేలకొండపల్లి, ఆగస్టు 28(నేటి శుభోదయ):** మండలం లోని చెరువుమాదారం-వల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు వరద కు కొట్టకపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలం లోని చెరువుమాధారం నుంచి ముదిగొండ మండలం లోని వల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు చెరువు ఉదృతి కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన భారీ వరద వచ్చింది.



దీంతో రాళ్లబంధం వాగు చప్టా పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో చెరువుమాధారం, వల్లభి, మంగాపురంతండా, రాయగూడెం గ్రామాల కు రాకపోకలు నిలిచిపోయాయి. వీరంతా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఇది ఇలా ఉండగా చెరువుమాధారం చెరువు అలుగుపోస్తుంది.



చెరువు మత్తిడి ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకుల వస్తున్నారు. . ప్రమాదకరంగా వరద ఉదృతి వస్తున్నందున్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కానీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడ ఏర్పాటు చేయలేదు. రాళ్లబంధం వాగు దాటకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా మండలం లోని పలు చెరువులు అలుగులు పోస్తున్నాయి. పంట పొలాలు నీట మునిగాయి.

## పంచాయతీ కార్యాలయాలలో ఓటర్ల జాబితా ప్రదర్శన




**నేలకొండపల్లి, ఆగస్టు 28(నేటి శుభోదయ):** గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గురువారం ఓటర్ల జాబితా లను ప్రదర్శించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు ఫోటో కలిగిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. కాగా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే శుక్రవారం తెలియజేయవచ్చునని అధికారులు పేర్కొన్నారు. మండలం లోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ పర్యవేక్షించారు. మండలం లోని కోనాయిగూడెం లో పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్ జాబితా ను ప్రదర్శించారు. తిగుళ్ల భాస్కర్, కస్తాల గోపయ్య, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కొత్తకొత్తూరు లో మాజీ -సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జలమయం అయిన రోడ్లు, వంతెనలు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు

### అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077

### లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.



ఆగస్టు 28 నేటి శుభోదయ **(నేటి శుభోదయ):** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతోనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందించాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## మట్టి విగ్రహాలతోని పర్యావరణ పరిరక్షణ

### ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత



ఆగస్టు 28 నేటి శుభోదయ: వైరా సాయిబాబా మందిరంలో మట్టి వినాయకుల విగ్రహాలను వైరా ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత భక్తులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ యువత పర్యావరణ ప్రేమికులు పర్యావరణ రక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని ప్రతి ఇంట మట్టి విగ్రహాలని ప్రతిష్టించి పూజించాలని తెలిపారు మట్టితో చేసిన గణపతి విగ్రహ ప్రయోజనాలు హిందూ మత గ్రంథాల పురాణాలు కూడా ప్రస్తావించారని మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా ఇలా పూజించడం ద్వారా వినాయకుడికి పూజాఫలం కూడా సిద్ధిస్తుందని అన్నారు పర్యావరణ పరిరక్షణ కూడా తోడ్పడుతుందని ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల పట్ల జలమార్గాలు చెరువులు వాగులు నదులు తీవ్రంగా కలిసిన అవుతున్నాయని ఈ రసాయన ప్రభావం వల్ల నీటి జీవ వ్యవస్థ నాశనం అవుతుందని అన్నారు వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు విగ్రహ పంపిణీ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా మందిర కమిటీ అధ్యక్షులు పొడపాటినాగేశ్వరరావు సెక్రటరీ లగడపాటి బోస్ కోశాధికారి తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు పోశం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణపతే మహా గణపతి

### భక్తిశ్రద్ధలతో పూజలు



ఆగస్టు 28.నేటి శుభోదయ: ఓం గం గణపతయే నమః ఓం మంగళ పతయే నమః అంటూ ఆదిదేవుడు గణేష్ పూజలు అందుకున్నాడు బుధవారం నుండి తొమ్మిది రోజులు పాటు జరిగే ఉత్సవాలకు అన్ని మండపాలు ముస్తాబయ్యాయి ఉండ్రాలయ్య కు దండాలు పెడుతూ నిత్యం పూజ చేసేందుకు భక్తుల సిద్ధమయ్యారు ఊరు వాడ మండపాల్లో ఆ దేవ దేవుడిని ప్రతిష్టించారు వైరాలో ప్రతి వార్డులో ఐదు విగ్రహాల వరకు ప్రతిష్టించారు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఇంట్లో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.వైరాలోని వరసిద్ధి వినాయక మందిరంలో వినాయకునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు



తొమ్మిది రోజులు పాటు పలువురు భక్తులు గణేష్ మాలలు ధరించారు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను భక్తులకు అందించారు వైరా సాయిబాబా మందిరం ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో విగ్రహాలను భక్తులకు అందించారు పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు గణనాథుడు వినాయకుడు





మనందరి ఆశయాలు నెరవేర్చాలని తలపెట్టిన ప్రతి కార్యం విజయవంతంగా పూర్తి అవ్వాలని వినాయక స్వామి ఆశీస్సులతో ఆరోగ్యం కలగాలని కుటుంబంలో సౌఖ్యం నెలకొనాలని లయన్స్ మిత్రులందరికీ మరింత సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజానికి మేలు చేసే అవకాశాలు మరింత లభించాలని మురళీకృష్ణ ఆకాంక్షించారు వినాయకుడు మనకు శక్తి జ్ఞానం ధైర్యం ప్రసాదించి ఎప్పటికప్పుడు సేవ మార్గంలో నడిపించాలని భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సాయిబాబా మందిరం ఆర్యవైశ్య కళ్యాణ మండపాలలో మట్టి గణపతి మహా గణపతి అని నిర్వాహకులు భక్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్ రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు జిల్లా కమిటీ సభ్యులు మాదినేని సునీత నూకల శ్రీనివాసరావు వనమా విశ్వేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ సభ్యులు వనమా వెంకటేష్, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి శివ వనమా చిన్ని తదితరులు వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వినాయక చవితి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

### భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు చేయాలి

### వైరా ఎస్ఐ పుష్పాల రామారావు

### విప్పలమడకలో ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ



ఆగస్టు 28.నేటి శుభోదయం: వినాయక చవితి పర్వదినం ప్రజల జీవితాల్లో వెలుగులను నింపాలని వైరా ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామ రామాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి వైరా ఎస్ఐ పుష్పాల రామారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గణేష్ ఉత్సవ కమిటీ



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ కు ఉత్సవ్ కమిటీ సభ్యులు శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించాలని కోరారు. విప్పలమడక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం రోజే అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని, శోభాయాత్రలను భక్తిశ్రద్ధతో జరపాలని కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపసృతులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, కొల్లికొండ వీరభద్రం, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇళ్లలో చేరిన వరద నీరును పరిశీలించిన సిపిఐ(ఎం) బృందం

### ఇండ్లలోకి వరద నీరు చేరకుండా చర్యలు చేపట్టాలి

### మున్సిపల్ కమిషనర్ కు డిమాండ్ చేసిన సిపిఐ(ఎం) నాయకులు

### కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు.



ఆగస్టు 28 నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లిలో ఇళ్లలోకి వరద నీరు చేరిన ప్రాంతాలను సిపిఐ(ఎం) బృందం గురువారం పరిశీలించింది. ఇండ్లలోకి వరద నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని వైరా మున్సిపల్ కమిషనర్ కు డిమాండ్ చేసిన సిపిఐ(ఎం) నాయకులు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో వరద నీరు పేదలు నివాసం ఉండే నీళ్లలోకి చేరినాయి బ్రాహ్మణపల్లి లో షేక్ సైదాబీ రేకుల ఇంటిని మొత్తం వరద నీరు చుట్టుముట్టింది, గురువారం సిపిఐ(ఎం) నేతలు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఇంట్లో వరదలో తడిసిన వస్తువులను పరిశీలించారు. ఆమెకు ధైర్యం చెప్పారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు, మున్సిపాలిటీ పరిధిలో వరదలతో ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సిపిఐ(ఎం) పట్టణ నాయకులు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. పేదలను ఆదుకోవాలని కోరారు. నిరుపేదలందరికీ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల పాషా, చిత్తోజు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# 20 అడుగులకు చేరుకున్న వైరా రిజర్వాయర్ నీటిమట్టం

## వైరా లో వర్ష బీభత్సం 11.4 సెంటీమీటర్ల నమోదు




ఆగస్టు 28 నేటి శుభోదయ: వైరా మండలంలో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్ష కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి బుధవారం ఉదయం 8 గంటల నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకు వైరా మండలంలో 11.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది భారీగా వరద నీరు వచ్చి చేరడంతో మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ నీటిమట్టం గురువారం సాయంత్రానికి 20 అడుగులు చేరుకుంది బుధవారం ఉదయం నుంచి గురువారం సాయంత్రం రిజర్వాయర్ నీటిమట్టం 1 5 అడుగులు పెరిగింది వైరా మండలంలోని స్థానాల లక్ష్మీపురం వైరా నదిపై ఉన్న లో లెవల్ వంతెన పైనుంచి వరద నీరు భారీ స్థాయిలు ప్రవహిస్తోంది దీంతో సిరిపురం లక్ష్మీపురం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి వైరా నది గంగిదేవిపాడు వాగుతోపాటుగా మండలంలోని పలు వంకలు వాగులు పొంగిపొర్లుతున్నాయి ఇదిలా ఉండగా వరద బాధితులు పురావస కేంద్రానికి కుటుంబాలను తరలించారు వైరా మున్సిపాలిటీ పరిధిలోని వరద బాధిత కుటుంబాలను అధికారులు పునరావస కేంద్రాన్ని తరలించారు వైరా రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లోని రాజీవ్ కాలనీలోకి వరద నీరు వచ్చి చేరింది సుమారు ఎనిమిది ఇళ్లను వరద నీరు చుట్టుముట్టింది అదేవిధంగా సోమవారం నల్లచెరువు అలుగు వాగు ఉదృతంగా ప్రవహించడంతో ఐదు ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి చేరింది దీంతో అప్రమత్తమైన వైరా మున్సిపాలిటీ కమిషనర్ యు గురిలింగం వైరా తహసిల్దార్ కె వి శ్రీనివాసరావు వైరా ఎస్సై పుష్పాల రామారావు ఆ ప్రాంతాలను గురువారం ఉదయం పరిశీలించారు వరద ముంపుకు గురైన సుమారు 13 బాధిత కుటుంబాలను వైరా లోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరాస కేంద్రానికి అధికారులు వల్లపురం గ్రామంలో అమరావతి హైవే నిర్మాణం పనుల కార్మికులు వరద ముంపుకు చిక్కుకుపోవడంతో వారిని తహసిల్దార్ కే శ్రీనివాసరావు సిబ్బందితో సురక్షిత ప్రాంతాలకు తరలించారు




# ఘనంగా మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని బాలంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎంపీ రేణుకా చౌదరి సన్నిహిత అనుచరులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రాధా కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో పూలదండలు అలంకరించి, కేక్ కట్ చేయడంతో పాటు సామూహికంగా మానుకొండకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న రాధా కిషోర్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు, పార్టీకి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మానుకొండ అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, సీనియర్ జర్నలిస్టులు యెగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# పోతారం - ఉప్పట్ల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఎం నాయకులు



మంథని రూరల్, ఆగష్టు-28 (నేటి శుభోదయ): గోదావరి నది వరద ఉధృతి వలన మంథని మండలం పోతారం గ్రామంలోని రైతుల పొలాలు నీట మునిగి పంట పొలాలు పూర్తిగా దెబ్బ తినడం జరిగింది.గురువారం సిపిఎం పార్టీ నాయకులు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడుతూ....గోదావరి వరద ప్రభావంతో పోతారం ఉప్పట్ల గ్రామాలకు చెందిన వేలాది ఎకరాల రైతుల భూములు పూర్తిగా మునిగిపోయి పంటలు చెడిపోయినాయని అన్నారు. ఇక్కడ పంట పొలాలను చూస్తే సముద్రముల తలపిస్తుందని అన్నారు. పొట్ట కచ్చిన పంట నీటి పాలు కావడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు జరిగిన పంట నష్టం విషయంలో ఐటి మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని గోదావరి నది ఒడ్డున కరకట్ట నిర్మాణం చేయాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి పంట నష్టాన్ని అంచన వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బూడిద గణేష్ మంథని లింగయ్య తోపాటు పోతారం రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన నగర మేయర్



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు: 28): "సేనతో సేనాని" బహిరంగ సభకు విశాఖ నగరానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ను మర్యాద పూర్వకంగా విశాఖ పట్నం విమానాశ్రయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో గురువారం కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. విశాఖలో ఈ బహిరంగ సభ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలి

## 86 ఆటో స్టాండ్ ల యూనియన్ ప్రెసిడెంట్ గొలగాని అప్పలరాజు

## గాజువాకలో నిరసనలు హోరు




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 28 ): గాజువాక నియోజకవర్గం స్త్రీ శక్తి ఆర్టీసీ ఉచిత బస్సు పథకం వలన రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి పడిందని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. డ్రైవర్లకి ఆర్థిక భరోసా కల్పించాలని గాజువాకలో 86 ఆటో స్టాండ్ ల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నిరసనలు జరిగాయి . ఎన్నికల హామీలో చెప్పిన విధంగా డ్రైవర్లకు 15000 రూపాయలు ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని,నెలవారి భృతి కల్పించాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తూ గాజువాక దువ్వాడ మల్కాపురం పరిసర ప్రాంగణాలలో స్వచ్ఛందంగా ఆటోలు ఆపి నిరసనలు తెలిపారు. యూనియన్ ప్రెసిడెంట్ గొలగాని అప్పలరాజు (నాయుడు) మాట్లాడుతూ డ్రైవర్లు చదువుకున్న ఉద్యోగాల రాక ఆత్మ గౌరవంతో జీవన విధానం కొనసాగించాలని అసంఘటిత కార్మికులుగా స్వచ్ఛందంగా ఆటోలు వేసుకుంటూ ప్రభుత్వానికి భారం కాకుండా ఉన్న వారిపై ఇలా ప్రభుత్వాలు వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు. ప్రజా ఆగ్రహానికి ఎలాంటి ప్రజాప్రతినిధులైన నేలమట్టం అయ్యారని ఆయన వాపోయారు. వాహన రంగంపై ఆధారపడిన వారు చాలామంది ఉన్నారని వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో ఉందని తెలిపారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి డ్రైవర్ల ఆర్థిక భరోసా కి ప్రణాళిక చేపట్టాలని వినయపూర్వకంగా కోరుతున్నామని ఆయన అన్నారు. అనంతరం గాజువాక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్స ఆటో కార్మికులు మరియు మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు తెలిపారు.



# ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే,కలెక్టర్,సీపీ

## సహాయక చర్యల పర్యవేక్షణ యుద్ధ ప్రాతిపదికన సదుపాయాల పునరుద్ధరణ అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసా




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 28(నేటి శుభోదయ) : ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను నిజామాబాద్ రూరల్



ఎమ్మెల్యే భూపతి రెడ్డి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం సందర్శించారు.వరద నీటి ఉధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడి గ్రామంతో పాటు నడిమి తండా,బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలకు ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,సీ.పీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాలు,తెగిపోయిన రోడ్లు,కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి వరద ఉధృతి తీవ్రతను అంచనా వేశారు.ఇళ్లలోకి వచ్చి చేరిన వరద జలాలతో వాటిల్లిన నష్టం గురించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముంపు బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన ఒన్నాజిపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు.ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని,ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే,కలెక్టర్ భరోసా కల్పించారు.వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు,రక్షిత మంచి నీరు అందుబాటులో ఉంచామని అన్నారు.కాగా విద్యుత్,తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మళ్లీ వరద వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా,ప్రజలకు సహాయక చర్యలు అందించేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని ఎస్.డీ.ఆర్.ఎఫ్.బృందాలకు, పోలీసులకు సూచించారు. కాగా వాడి గ్రామాన్ని సందర్శించడానికి ముందు రామడుగు,లోలం గ్రామాల వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద నీటిని కలెక్టర్,సీపీ లు పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఈ మార్గాల మీదుగా రాకపోకలను నిలిపి వేయించారు.వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి ఇతర అధికారులు ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాం

## పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉంది..ప్రజలు ఆందోళన చెందవద్దు

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 28(నేటి శుభోదయ): ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు.జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని,ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని



భరోసా కల్పించారు.వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామని అన్నారు.ఆయా శాఖల అధికారులు,సిబ్బంది అందరూ తమతమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని,అవసరమైన చోట ప్రజలకు సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు.మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.భారీ వర్షాల వల్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో చెరువులు,వాగులు తెగిపోయి రోడ్లు దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరించారు.ముఖ్యంగా సిరికొండ,ధర్పల్లి, భీంగల్, ఇందల్వాయిమండలాల్లోని కొండాపూర్,తూంపల్లి,గడ్కోల్, ముషీర్ నగర్,హొన్నాజీపేట్, వాడి, నడిమితండా, బెజ్జోరా, సిర్నాపల్లి గ్రామాలు వరద తాకిడికి గురయ్యాయని అన్నారు.పై ప్రాంతాలలో మూడు చెరువులు తెగిపోగా,సుమారు 12,413 ఎకరాలలో ఇసుక మేటలు వేయడం,నీట మునగడం వల్ల పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామన్నారు.వరద నీటి ప్రవాహం తగ్గిన మీదట పూర్తి స్థాయిలో నష్టాన్ని అంచనా వేస్తామన్నారు.13 చోట్ల పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయని,29 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లకు నష్టం జరిగిందని అన్నారు.వర్షానికి ఒక నివాస గృహం పూర్తిగా కూలిపోయిందని,మరో ఆరు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు.60 కరెంటు స్తంభాలు,మరో60 కండక్టర్లు పడిపోయాయని, కొన్ని చోట్ల వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు నీట మునిగాయని కలెక్టర్ వెల్లడించారు. వరద ప్రవాహం వల్ల ఎనిమిది గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా,తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ధర్పల్లి మండలం వాడి గ్రామంలో ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాన్ని పంపడంతో పాటు,రూరల్ శాసన సభ్యులు భూపతి రెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి తాను స్వయంగా గ్రామాన్ని సందర్శించి ముంపు పరిస్థితిని పర్యవేక్షించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం చందూర్,ధర్పల్లి,డిచ్పల్లి, నిజామాబాద్ రూరల్,జక్రాన్పల్లి మండలాల్లో 7 పునరావాస కేంద్రాలను నెలకొల్పి,అవసరమైన ఆహార పదార్థాలు,తాగునీరు,ఇతర సదుపాయాలు కల్పించామని,164 కుటుంబాలకు చెందిన 358 మంది ఈ శిబిరాలలో ఆశ్రయం పొందుతున్నారని అన్నారు.జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించలేదని,వరద నీటిలో చిక్కుకుపోయిన 17 మందిని సురక్షితంగా కాపాడడం జరిగిందని తెలిపారు.కప్పలవాగు ఉధృతంగా ప్రవహించడంతో భీంగల్ ఎక్సైజ్ కార్యాలయంలో చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక శాఖ బృందం రెస్క్యూ చేసిందని అన్నారు. బెజ్జోర వద్ద ఆటోలో వెళ్తున్న ఆరుగురిని జేసీబీ సహాయంతోకాపాడడం జరిగిందని, ఇందల్వాయి మండలం దోన్కల్ లో ఫాంహౌస్ లో చిక్కుకు పోయిన వ్యక్తిని,ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద 8మందినికాపాడడంజరిగిందని వివరించారు. కామారెడ్డి - రామాయంపేట మధ్య హైదరాబాద్ కు వెళ్ళే మార్గంలో వరద నీటి ప్రవాహం వల్ల వాహనాలు ముందుకు వెళ్ళే పరిస్థితి లేక ట్రాఫిక్ స్తంభించిపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్,ముప్కాల్, బాల్కొండ ప్రాంతాల వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలిపి నిరీక్షిస్తున్న లారీల డ్రైవర్లకు 600 వరకు ఫుడ్ ప్యాకెట్లను ఉచితంగా అందజేశామని కలెక్టర్ తెలిపారు.కాగా మరో 48 గంటల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చెరువులు ,వాగులు,కుంటల వద్దకు వెళ్లవద్దని హితవు పలికారు.ముఖ్యంగా చేపలు పట్టే వారు,ఈత సరదా కోసం పిల్లలు,యువత చెరువులు, వాగులోకి దిగకూడదని సూచించారు.



# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి లాప్‌టాప్ పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: సామాజిక సేవలో భాగంగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినికి గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్న కుమారి ఉప్పు వాసంతి కి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేసి, వారి చదువును ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. చేతన ఫౌండేషన్ ఈ దిశలో చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఏ.ఐ.యు.కే.ఎస్.రాష్ట్ర అధ్యక్షులుగా వి.ప్రభాకర్ ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు28(నేటి శుభోదయ): అఖిలభారతఐక్యరైతు సంఘం (ఏ.ఐ.యు.కే.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా వి.ప్రభాకర్ ఎన్నిక అయ్యారు.ఆగస్టు 25,26 తేదీల్లో మహాబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజులు జరిగిన రాష్ట్ర ప్రథమ మహాసభలు కామ్రేడ్.వి.ప్రభాకర్ ను మహాసభల్లో ప్రతినిధులు ఎన్నుకున్నారు. కామ్రేడ్.వి.ప్రభాకర్ విప్లవోద్యమంలో కీలకమైన నేతగా నిలిచారు.తన ఉద్యమ ప్రస్థానాన్ని సిరికొండ మండలం గడ్కోల్ నుండి ప్రారంభించారు. ఇక్కడ పెత్తందారులు,దోపిడీ దారులు ప్రజా కంటకులుగా మారి పీడిస్తున్న సమయంలో ఆనాటి సిపిఐ ఎంఎల్ రైతు కూలి సంఘం గా గడ్కోల్ కేంద్రంగా తన విప్లవ జీవితాన్ని ప్రారంభించారు.అమరుడు కామ్రేడ్ డివి.కృష్ణ స్ఫూర్తితో కామ్రేడ్ ప్రభాకర్ విప్లవ రైతంగా పోరాటాల వైపు వచ్చి పోరాట వారసత్వాన్ని అందిపుచ్చుకొని కొనసాగుతున్నాడు.జిల్లాలో ముఖ్యంగా ఆర్మూర్ డివిజన్ లో పసుపు పంట రైతుల సమస్యలపై,ఎర్రజొన్న రైతుల సమస్య లపై అనేక ఉద్యమాలు నిర్మించి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందరు.సంయుక్త కిసాన్ కిషన్ మోర్చా (ఎస్. కే. ఎం ) ఉద్యమంతో దేశవ్యాప్త ఉద్యమంతో రైతంగా ఉద్యమాల్లో అగ్రగామిగా నిలిచాడు.కామ్రేడ్ వి.ప్రభాకర్ తన ఉద్యమ పోరాట తత్వాన్ని గుర్తించి సంఘం గుర్తించి విప్లవ రైతుసంఘం అయినా ఏ.ఐ.యు.కే.ఎస్. వి.ప్రభాకర్ ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నికున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన బి.దేవారం ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా,ఎస్.సురేష్ ను,బి.బాబన్న ను రాష్ట్ర కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు.

# ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన రెండవ ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం

## తిరుపతికి ఉదయం విమానం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తాం

## పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు, మరియు ఇతర అధికారులు



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు :28 ): విశాఖ ఎయిర్పోర్టులో శుక్రవారం జరిగిన రెండవ ఎయిర్పోర్ట్ సలహా కమిటీ (ఏ ఏ సి) సమావేశానికి ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ పురుషోత్తం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు, నేవీ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, విశాఖ నుంచి తిరుపతి వెళ్లే భక్తులు ఉదయం విమానం లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తిరుమలలో ఉదయం సమయంలోనే శ్రీవాణి దర్శన టిక్కెట్లు కేటాయించబడుతున్నందున, విశాఖ భక్తులు అవకాశాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఉదయం తిరుపతి విమానం తక్షణ అవసరం" అని ఎంపీ స్పష్టం చేశారు. అలాగే, ప్రయాణికులకు అందుబాటు ధరల్లో ఆహారం అందించేందుకు ఉడాన్ యాత్రికేఫ్ ను విశాఖ ఎయిర్పోర్టులో ప్రారంభించాలన్న డిమాండ్‌ను కమిటీ ముందుంచారు. కోల్కతా, భువనేశ్వర్, చెన్నై, అహ్మదాబాద్, పుణెలాంటి ఎయిర్పోర్టుల్లో ఇప్పటికే ప్రారంభమైన ఈ సౌకర్యాన్ని విశాఖలో కూడా తీసుకురావాలని కోరారు. ప్రత్యక్ష అంతర్జాతీయ విమాన సౌకర్యాలపై కూడా ఎంపీ దృష్టి సారించారు. వ్యాపార, పర్యాటక రవాణా పెరుగుతున్న దృష్ట్యా విశాఖ-మలేషియా, విశాఖ-కొలంబో సేవలు ప్రారంభించాలని, ఎయిర్ లైన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఎయిర్పోర్టులో ఉన్న వాష్ రూంల దయనీయ స్థితిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీ, శుభ్రత, నిర్వహణపై అధికారులు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. అదనంగా, తరచూ సమస్యలు సృష్టిస్తున్న ఎక్స -రే బ్యాగేజీ స్కానర్లు ను తక్షణమే సరిచేయాలని కోరారు. ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించేందుకు సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ శ్రీభరత్ హామీ ఇచ్చారు.



## కేశంపేట మండలంలో వినాయక నిమజ్జనం, పారిశుద్ధ్యం పై సమీక్ష

### ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి – ఎంపిడీఓ కిష్టయ్య



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టయ్య ఆధ్వర్యంలో సాధారణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి కీలక అంశాలను సమీక్షించారు. సమావేశానికి తహసిల్దార్ ఆజంఅలీ, సూపరింటెండెంట్ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఏపీవో అజీజ్, ఏఈ (ఎలక్ట్రికల్), ఏఈ (ఇరిగేషన్), పంచాయతీ కార్యదర్శులు, టి.ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర అధికారులు హాజరయ్యారు. తగిన సూచనలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు ఆదేశించారు.

## నిజామాబాద్ నగరంలో 40 నిరాశ్రయులను ఆదుకున్న పోలీసులు

### వరదల కారణంగా బోర్గం సమీపంలో గల 40 మందికి ఆశ్రమం కల్పించిన పోలీసులు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:ఆగస్టు 28(నేటి శుభోదయ): గురువారం నిజామాబాదులో భారీ వర్షాలు కురుస్తున్నందున బోర్గం పాంగ్ర వాగు నీళ్లు ఉప్పొంగి ప్రవహించడం తో బ్యాంకు కాలనీ లో నాలా ప్రక్కన ఉన్న దాదాపు 15 కుటుంబాలు నివసిస్తున్న గుడిసెలోకి నీళ్లు రావడంతో వారు నిరాశ్రయులయ్యారు,దాంతో కమిషనర్ ఆఫ్ పోలీసు పి.సాయి చైతన్య.,ఐ పి ఎస్, ఆదేశాల మేరకు నిజామాబాద్ ఎసిపి రాజా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నగర సిఐ శ్రీనివాస్ రాజు ఫోర్త్ టౌన్ ఎస్సై శ్రీకాంత్ ఉదయ్ ఇంకా సిబ్బంది కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని శివాజీ సమితి,స్థానికుల సహాయంతో అక్కడి నుంచి తరలించి పండ్లు పంపిణీ చేసి వారిని సురక్షిత ప్రాంతం బింగి ఫంక్షన్ హాల్ లో మహిళలు,చిన్నపిల్లలు పెద్దవాళ్ళు కలిపి దాదాపు 40 మంది కి ఆశ్రయం కల్పించటం జరిగింది.

## మహిళలు వారి సంరక్షణ కోసం పలు సూచనలు తెలిపారు

### అనకాపల్లి జిల్లా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డ్రా రాయిపాటి శైలజ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పరవాడలో



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 29 ) "విద్యార్థిని పై జరిగిన అనుచిత ప్రవర్తన" పై గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పరవాడ సందర్శించడం జరిగింది. సదరు బాధిత విద్యార్థినిని స్వయంగా కలిసి మాట్లాడటం జరిగింది. మరియు విద్యార్థులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. సదస్సులో భాగంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, విద్యార్థినీ లు ఇలాంటి సంఘటనలు కాలేజీ లలో లేదా తమ పరిసర ప్రాంతాలలో లేదా వేరెక్కడయిన ఎదురైనప్పుడు ధైర్యముగా వుండాలనీ, చట్టాలపై అవగాహన ఉన్నట్లయితే ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని, కావున ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని తెలియజేస్తూ అలాగే మహిళా శిశు సక్షేమశాఖ ద్వారా అందించే సేవలు గురించి, ఆడపిల్లలు మరియు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ద్వారా కల్పించబడే అవగాహన సదస్సులు గురించి క్లుప్తంగా వివరించారు. మరియు భేటీ బచావో భేటీ పడవో ప్రాముఖ్యత గురించి, మరియు బాల్య వివాహాల నిర్మూలన తద్వారా వచ్చేఫలితాలు గురించి అవగాహన కల్పించారు. మరియు మహిళలకు కానీ ఆడవాళ్లకు కానీ భద్రత విషయంలో ఏ రకమైన ఇబ్బంది కలిగిన వారికి వారి ఇబ్బందిని బట్టి ఏ ఏ డిపార్ట్మెంట్స్ ఎలాంటి సర్వీసెస్ ఇస్తున్నాయి అనే విషయాల మీద అవగాహన కల్పించారు. మరియు ఈ కార్యక్రమంలో భాగంగా పరవాడ డిఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఆడపిల్లలు మరియు మహిళల కోసం అందించే సేవలు గురించి అలాగే ఉమెన్ హెల్ప్ లైన్ 181 గురించి అలాగే పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100, 101 మరియు 1098 చైన్ లైన్ గురించి 1930 సైబర్ క్రైమ్ గురించి ఇలా ప్రతి హెల్ప్ లైన్ నెంబర్ ని చెప్తూ వాటి యొక్క ఉపయోగాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు కార్యక్రమంలో భాగంగా మహిళా కమిషన్ మెంబర్ గద్దం ఉమా మాట్లాడుతూ ఆడపిల్లలు చాలా ధైర్యంగా ఉండాలని వారికి జరిగిన ఇబ్బందులు కానీ ఆ వాంఛిత సన్నివేశాలను కానీ ధైర్యంగా ఎదుర్కోవాలని సమస్యని ప్రతిఘటించాలని వారిలో ధైర్యాన్ని నింపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంను మహిళా శిశు సంక్షేమ శాఖ అనకాపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ న్. సూర్యలక్ష్మి లైజనింగ్ ఆఫీసు గా వ్యవహరించడం జరిగినది. సీడీపీఓ సబ్బవరం, పరవాడ సిఐ , కాలేజీ ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఇంచార్జి అధికారి మద్దిలి వినోద్ బాబు , పరవాడ తహసీల్దార్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనటం జరిగింది.





## ఈ కబ్జా కనిపించిందా...?

### కార్పొరేటర్, కమిషనర్ ల నిర్లక్ష్యం తో అన్ని ఇబ్బందులే



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల ఏడోవ డివిజన్లలో యదేచ్చగా డ్రైన్ ను ఆక్రమించిన సంబంధించిన కార్పొరేటర్, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ల మధ్య సమన్వయం చేసుకోవడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఖమ్మం నగర పాలక సంస్థ ఏడోవ డివిజన్లలో గల టేకులపల్లి ప్రాంతంలో ప్రధాన రహదారిపై గల డ్రైనేజీ ను ఓ కిరాణం పేరుతో పబ్లిక్ రోడ్డుతో పాటు డ్రైనేజీ ను ఆక్రమించి కిరాణం దుకాణం నిర్మిస్తే దానిని తొలిగించడానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మీనా మీసాలు లెక్కిస్తున్నారు. ఆక్రమణ దారులు యదేచ్చగా నిర్మాణం చేసి వ్యాపారం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉండిపోయారో అర్థం కాని ప్రశ్న. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి తమ చిత్త శుద్ధిని ప్రదర్శించాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.



## అనారోగ్యంతో ఉంటే కరచాలనం వద్దు:తెలంగాణ ఆరోగ్యశాఖ అడ్వైజరీ

### ఉష్ణోగ్రతలు తగ్గడం,తేమ పెరగడం ద్వారా సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్న ఆరోగ్య శాఖ



రాజేంద్ర నగర్,ఆగస్టు28(నేటి శుభోదయ):తెలంగాణలో వారం రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలతో తెలంగాణ ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది.రాష్ట్ర వ్యాప్తంగా తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని,రాబోయే రెండు రోజులు పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించడంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పలు ముఖ్య సూచనలు చేసింది.అడ్వైజరీని విడుదల చేసిన డైరెక్టర్.. వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతల హెచ్చు,తగ్గులు,తేమ పెరగడం ద్వారా సీజనల్ వ్యాధులు,నీరు,గాలి ద్వారా సంక్రమించే వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ తెలంగాణ ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా.బి.రవీందర్ నాయక్ ఓ అడ్వైజరీని ప్రజలకు విడుదల చేశారు.దోమలతో జాగ్రత్త.. మలేరియా,చికున్ గున్యా,డెంగీ వ్యాధుల బారినపడకుండా ఉండాలంటే దోమలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.దోమల బెడద నుంచి కాపాడుకొనేందుకు ఇంట్లో తలుపులు,స్క్రీన్‌లు,కిటికీలకు దోమతెరలు అమర్చుకోండి.ముందు జాగ్రత్త చర్యగా దోమల నివారణకు మందులను ఉపయోగించాలి. నీరు ఎక్కడికక్కడ నిల్వకాకుండా మీ ఇంటికి సమీపంలోని డ్రెయిన్‌లను శుభ్రంగా ఉంచుకోవాలి.చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.. ఇంటి వద్ద సెప్టిక్ ట్యాంక్‌లను మెష్(జాలీ)లతో కవర్ చేసుకోవడం ద్వారా దోమల పెరుగుదలకు సమర్థవంతంగా అడ్డుకట్ట వేయొచ్చు.మీ ఇంటిచుట్టూ నిలిచే వరద నీటిని తొలగించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే లాంటి పద్ధతి పాటించండి.నీటి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్లను నివారించేందుకు తాగునీటిని కాచి వడపోసి చల్లార్చిన తర్వాత తాగండి.భోజనానికి ముందు,తర్వాత తప్పనిసరిగా చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.ఈ సీజన్‌లో ముఖ్యంగా బయట దొరికే ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది.కరచాలనం వద్దు.. గాలి ద్వారా సంక్రమించే ఇన్‌ఫెక్షన్లు,వైరల్ జ్వరాల పట్ల చాలా అప్రమత్తంగా ఉండండి. అనారోగ్యంతో ఉన్నవారితో గానీ,మీకు అనారోగ్యం ఉన్నా వేరే వ్యక్తులతో కరచాలనం చేయొద్దు.ఇన్‌ఫెక్షన్ల దాడి నుంచి కాపాడుకోవడానికి హ్యాండ్ శానిటైజర్లను వాడండి. తుమ్మినప్పుడు లేదా దగ్గిన సమయాల్లో మీ చేతి రుమాలును అడ్డంగా వాడండి. ఎవరికైనా దగ్గుతో కూడిన జ్వరం, తలనొప్పి,గొంతునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స తీసుకోండి.ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక బెడ్స్, ఔషధాలు అందుబాటులో.. ఆరోగ్యం పట్ల అత్యవసర పరిస్థితి తలెత్తితే 108కి ఫోన్? చేసి వైద్య సేవలు పొందండి.ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రభుత్వం అన్ని ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక బెడ్స్, ఐవీ ఫ్లూయిడ్స్,అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచడం ద్వారా వైద్య,ఆరోగ్యశాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది.అలాగే, జీఎన్? ఎంలు,ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు,అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద మందులు,ఓఆర్ఎస్ సాచెట్స్ అందుబాటులో ఉన్నాయని ప్రజారోగ్య డైరెక్టర్ తెలిపారు.గ్రామాల్లో పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చు.

## వరద ముంపుకు గురైన నెమలిపేట

### గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

### దమ్మపేట గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ సహకారంతో



దమ్మపేట ప్రతి నిధి నేటి శుభోదయ-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో గల నెమలిపేట గ్రామం రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలుకు ముంపుకు గురైనది. వర్షాల కారణంగా నెమలిపేట గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల రాంబాబు, పసుమర్తి వీర వెంకటేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు,రొయ్యల కుమార్,ధర్మసోత్ రాజేష్ చిన్న శెట్టి చిట్టిబాబు, పగడాల కృష్ణారావు, కందుల వెంకటేశ్వరరావు,ప్రసాదు, ఎస్ కే భాష, అయ్యప్ప,తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ పిజెటిఎయు పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ కౌన్సిలింగ్:రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సిఎచ్ విద్యాసాగర్



రాజేంద్ర నగర్,ఆగస్టు 28(నేటి శుభోదయ):తెలంగాణ ఈఏపిసిఇటి-2025 కన్వీనర్ కోటాలో ఎంపిసి స్ట్రీమ్ లోని బి.టెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్),బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో నాన్ ఫార్మర్ కోటాలో మిగిలిపోయిన సీట్లకి ఈనెల 29వ తేదీ (శుక్రవారం) ఉదయం 10 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ ను నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సిఎచ్ విద్యాసాగర్ ప్రకటించారు.రాజేంద్రనగర్ లోని పిజెటిఎయు పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ కౌన్సిలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.ఈ స్పాట్ కౌన్సిలింగ్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.pjtau.edu.in ని సందర్శించవచ్చని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి ఎచ్ విద్యాసాగర్ సూచించారు.

## ఆచారి సమక్షంలో బిజెపిలో చేరిన ఎం.డి ఆరిఫ్

### నరేంద్రమోడీ సిద్ధాంతాలు నచ్చి భారతీయ జనతా పార్టీలో చేరిక

### బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో కలిసిన ఎండి ఆరిఫ్



తలకొండపల్లి ఆగస్టు 28, నేటిశుభోదయ: తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఎండి ఆరిఫ్ గురువారం నాడు టిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలో కలిశారు.బిజెపి రాష్ట్ర నాయకులు టీ.ఆచారి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో తన అనుచర ఘనంతో కలిసి బిజెపి కండువా కప్పుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు ఆచారి మాట్లాడుతూ గ్రామాలలో ఎంతోమంది నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సమర్థిస్తూ బిజెపి బలోపేతం కోసం స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి మరింత బలోపేతం కొరకు కృషి అయినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం ఎండి ఆరిఫ్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా బిజెపి సిద్ధాంతాలు నచ్చి బిజెపిలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.రాబోయే ఎన్నికల్లో మండలంలో బిజెపి బలపడోతానికి కృషి చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట యాదగిరి,వెంకటేష్,శేఖర్ రాజు,తో పాటు వందమంది కార్యకర్తలు పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ



పులిచెర్ల, ఆగస్టు 28,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం కొమ్మిరెడ్డిగారిపల్లి లో వినాయకుడిని పులిచెర్ల ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అక్కడికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు, యువకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీపీ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్థానిక ప్రజలతో కొంతసేపు ముచ్చటించి, యువకులతో కలిసి నృత్యం చేసారు.

## ముంపు గ్రామాల భాధితులను పరామర్శించిన

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:ఆగష్టు 28(నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ధర్పల్లి మండలం వాడి గ్రామాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే సందర్శించి,వరద భాదితులను పరామర్శించారు.గురువారం తెల్లవారు జామున హొన్నజీపేట్ గ్రామం శివారులో వున్నా ముత్యాల చెరువు పూర్తిగా తెగిపోవడతో భారీగా నీళ్లు ఫ్లో రావడంతో వాడి గ్రామంలోకి చేరాయి.గ్రామం లోని అన్ని ఇండ్లల్లోకి భారీ ఎత్తున నీళ్లు వచ్చి,బియ్యం,వంట సామానులు పాడైపోయినాయి.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వాడి గ్రామంలోని గల్లీలు అన్ని తిరిగి వరద భాదితులకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షల కారణంగా ముత్యాల చెరువు తెగిపోవడంతో నీళ్లు ఉధృతంగా రావడంతో మద్దుల్ తండా కు వాడి గ్రామానికి మధ్యలో వున్నా బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయ్యాయని,వాడి గ్రామంలో కరంట్ స్తంబాలు,ఇండ్లల్లోకి నీళ్లు వచ్చి వంట సామాగ్రి మొత్తం పాడైపోయాయని అన్నారు.కొంతమందిని హొన్నజీపేట్ హై స్కూల్ లో పునరావాసం ఇవ్వడం జరిగిందని,వారికి అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకొంటుంది అని అన్నారు.కరెంట్ స్తంభాలను త్వరగా రిపేర్ చేయమని విద్యుత్ అధికారులతో ఫోన్ లో మాట్లాడం జరిగింది.బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని,అండగా ఉంటానని అన్నారు.అలాగే బీరప్ప తండా,నడిమి తండా,లక్ష్మి చెరువు తండాలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పర్యటించి,వారికి కావాల్సిన ఆహార పదార్థాలను వెంటనే అందించాలని అధికారులను కోరారు.వివిధ తండాల్లో ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో బాధితులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు.ఆయన అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.వర్షం కారణంగా వరి పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని,అధికారులు వచ్చి అంచనా వేసి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.అనంతరం సిరికొండ మండలంలోని కొండూరు గ్రామం వద్ద బ్రిడ్జ్ తెగిపోవడంతో పరిశీలించడం జరిగింది.బ్రిడ్జ్ సగభాగం తెగి పోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయని,కొండూరు గ్రామంలో 150 ఇళ్లలోకి నీరు చెరడంతో బాధితులకు ఆహార సామాగ్రి వెంటనే ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.అనంతరం పెద్ద వాల్గొట్ రెండు కూలిన ఇండ్లను పరిశీలించారు.ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.పెద్ద వాల్గొట్,చిన్న వాల్గొట్ లకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని,త్వరలోనే పనులు చేపడతామని అన్నారు.ఎమ్మెల్యే వెంట ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి,ఏఎంసి డైరెక్టర్ మంత్య నాయక్,మాజీ ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ మునుపల్లి సాయ రెడ్డి,నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న బాలరాజ్,ఇందాల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి,హొన్నజీపేట్ మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి,సంతోష్ రెడ్డి,రామన్న గ్రామ శాఖ అధ్యక్షులు నర్సారెడ్డి,జనార్దన్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,మైలారం సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ నవ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు



రాజేంద్ర నగర్,ఆగస్టు 28(నేటి శుభోదయ): మణికొండ నవ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడికి పార్టీలకు అతీతంగా అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం



**'సేనతో సేనాని సభకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రాంగణంగా నామకరణం చేశారు. అంతేకాదు.. సభా స్థలి వద్ద ఏర్పాటు చేసిన ఐదు ప్రధాన ద్వారాలకు ఉత్తరాంధ్ర మహనీయుల పేర్లు ఫైనల్ చేశారు.**

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 29) : జనసేన పార్టీ ఎల్లప్పుడు జాతీయ నాయకులను, మహనీయులను స్మరించుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మూడు రోజుల సమావేశాలతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నిండుతుందని అన్నారు. 28 నుంచి 30 వరకు జరిగే సమావేశాల్లో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీశ్రేణులు హాజరవుతారు. నేడు వైఎంసీఏ సమావేశ మందిరంలో జరిగే జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొని.. తాజా రాజకీయ పరిణామాలు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తారు. మధ్యాహ్నం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 320 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు. 29వ తేదీన ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న 10 మందిని ఎంపిక చేసి.. వారితో వివిధ అంశాలపై అధినేత మాట్లాడతారు ఈ రాత్రి నుంచే ఉత్తరాంధ్ర ప్రాముఖ్యత తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేశారు.

## గుంటూరు జెడ్పీ ప్రాంగణంలో ఏసీబీ దాడులు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఐపీవో ముత్తి శ్రీనివాసరావు పరిశ్రమల శాఖలో ఐపీవోగా పనిచేస్తున్న శ్రీనివాసరావు పరిశ్రమల రాయితీ నిధుల కోసం ప్రభుత్వానికి ఉత్తర్వులు పంపేందుకు లక్ష డిమాండ్ బాధితుడు మండేపూడి కమలాకర్ తో తొలుతగా 30వేలు ఇచ్చేందుకు ఒప్పందం జడ్పీ ప్రాంగణంలో డబ్బులు తీసుకునేందుకు వచ్చిన ఐపీవో శ్రీనివాసరావు అదే సమయంలో దాడి చేసిపట్టుకున్న ఏసీబీ అధికారులు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని విచారిస్తున్న ఏసీబీ అధికారులు

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

## రామకృష్ణాపురం లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో గురువారం నాడు ఇందిరమ్మ ఇల్లును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి



ప్రారంభించారు.రామకృష్ణాపురం గ్రామంలోని అందాలు అనే లబ్ధిదారుని ఇల్లు పూర్తి కావడంతో ఆయన ఇందిరమ్మ ఇల్లును ఆయన ప్రారంభించారు.సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చామని, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు జరుపుకున్నట్లు ఆయన తెలిపారు.అంతకు ముందు పడకల్ గ్రామంలో నీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఉచితంగా అందజేసిన విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు.సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చి సహాయం చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ రఘురాములు, రేన్ రెడ్డి,మాజీ ఎంపిటిస జోగు రమేష్, రాజేందర్, రమేష్ యాదవ్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు మహిళలు, తదితరులు ఉన్నారు.

# బోడె రామచంద్ర యాదవ్ ను మరియు యాదవ్ లను కించపరిచి మాట్లాడిన మహాసేన రాజేష్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి: గొంప శివకుమార్ యాదవ్




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, ఆగస్టు 28,( నేటి శుభోదయ) ప్రత్తిపాడు జాతీయ రహదారి వివేకానంద విగ్రహం ఆంధ్ర భద్రాది ఆలయ ప్రాంగణంలో గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గ బీసీవై పార్టీ ఇంచార్జి గొంప శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ను మరియు యాదవులను కించపరిచి మాట్లాడిన మహాసేన రాజేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని శివకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా శివ కుమార్ యాదవ్ విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ తక్కెళ్లపాడులో శ్రీ కృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టడాన్ని రామచంద్రయ్య యాదవ్ వ్యతిరేకిస్తే ఆ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన సీఎం చంద్రబాబుకు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కి ధన్యవాదాలు తెలియజేశారని కానీ నువ్వు ఆ అంశంపై కుల విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. నీకున్న నోటి దురద వల్లే పి గన్నవరం ఎమ్మెల్యే టికెట్ కోల్పోయావని, ఇప్పటి వరకు నువ్వు బహుజనుల కోసం పాటుపడే వ్యక్తివి అనుకున్నామని, యాదవులను కించపరిచి మాట్లాడడంతో నీ నిజ స్వరూపం బయటపడిందన్నారు.యాదవులపై,మా అధినేత బోడె రామచంద్ర యాదవ్ పై నోరు జారి మాట్లాడితే సహించబోమన్నారు.రామచంద్ర యాదవ్ కి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లోకేష్,సనాతన ధర్మంపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నువ్వు ఈరోజు వాళ్ళ ప్రాప్తి కోసం మా అధినేత రామచంద్ర యాదవ్ ని ఏకవచనంతో మాట్లాడడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవర శ్రీను, గజ్జి గోవింద రాజులు, గింజల లోవరాజు, కుండల శ్రీను, వాకాడ కనకరాజు, కిలాడి శ్రీను, ఇసరపు నాగేంద్ర, మోరుకుర్తి శ్రీను, ఈపి లోవబాబు, తురాల మణికంఠ, పక్కుర్తి నాని, గారా బాబ్జి, కోన కళ్యాణం, బత్తుల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ దేవాలయంలో గణనాథుడికి పూజ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్ర నగర్,ఆగస్టు 28(నేటి శుభోదయ):మైలర్ దేవ్ పల్లి డివిజన్లోని గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో గణనాథుడికి మొదటి పూజ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు కలిగేలా ప్రజలందరికీ ఆ గణేషుడి ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ.వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎడ్లకాడి సూర్యం



రాజేంద్ర నగర్,ఆగస్టు28(నేటి శుభోదయ):వినాయకచవితి పండగ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం.

## ధర్మవరంలో గణనాథుని దర్శించుకున్న ముదునూరి మురళి రాజు

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ) గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై ఉండాలని ప్రత్తిపాడు నియోజవర్గ వైసీపీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు అన్నారు. వినాయక చవితి వేడుకలు బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.వేకువ జామునుంచే గణేష్ మండపాలవద్ద వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య గణేష్ విగ్రహాలను ప్రతిష్టించారు.సందర్భంగా మండలంలోని ధర్మవరం గ్రామంలో వినాయక మండపాలను సందర్శించి ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నానిపల్లి,చంటి, కోలా తాతబాబు,జ్వాలా దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు,సీతంపేట శ్రీ లక్ష్మీ గణపతి కమిటీ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల భాధితులను పరామర్శించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

## వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:ఆగష్టు 28(నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ధర్పల్లి మండలం వాడి గ్రామాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే



సందర్శించి,వరద భాదితులను పరామర్శించారు.గురువారం తెల్లవారు జామున హొన్నజీపేట్ గ్రామం శివారులో వున్నా ముత్యాల చెరువు పూర్తిగా తెగిపోవడతో భారీగా నీళ్లు ఫ్లో రావడంతో వాడి గ్రామంలోకి చేరాయి.గ్రామం లోని అన్ని ఇండ్లల్లోకి భారీ ఎత్తున నీళు వచ్చి,బియ్యం,వంట సామానులు పాడైపోయినాయి.రూరల్ ఎమ్మెల్యే





భూపతి రెడ్డి వాడి గ్రామంలోని గల్లీలు అన్ని తిరిగి వరద భాదితులకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షల కారణంగా ముత్యాల చెరువు తెగిపోవడంతో నీళ్లు ఉధృతంగా రావడంతో మద్దుల్ తండా కు వాడి గ్రామానికి మధ్యలో వున్నా బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయ్యాయని,వాడి గ్రామంలో కరంట్ స్తంబాలు,ఇండ్లల్లోకి నీళ్లు వచ్చి వంట సామాగ్రి మొత్తం పాడైపోయాయని అన్నారు.కొంతమందిని హొన్నజీపేట్ హై స్కూల్ లో పునరావాసం ఇవ్వడం జరిగిందని,వారికి అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకొంటుంది అని అన్నారు.కరెంట్ స్తంభాలను త్వరగా రిపేర్ చేయమని విద్యుత్ అధికారులతో ఫోన్ లో మాట్లాడం జరిగింది.బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని,అండగా ఉంటానని అన్నారు.అలాగే బీరప్ప తండా,నడిమి తండా,లక్ష్మి చెరువు తండాలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పర్యటించి,వారికి కావాల్సిన ఆహార పదార్థాలను వెంటనే అందించాలని అధికారులను కోరారు.వివిధ తండాల్లో ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో బాధితులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు.ఆయన అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.వర్షం కారణంగా వరి పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని,అధికారులు వచ్చి అంచనా వేసి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.అనంతరం సిరికొండ మండలంలోని కొండూరు గ్రామం వద్ద బ్రిడ్జ్ తెగిపోవడంతో పరిశీలించడం జరిగింది.బ్రిడ్జ్ సగభాగం తెగి పోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయని,కొండూరు గ్రామంలో 150 ఇళ్లలోకి నీరు చెరడంతో బాధితులకు ఆహార సామాగ్రి వెంటనే ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.అనంతరం పెద్ద వాల్గొట్ రెండు కూలిన ఇండ్లను పరిశీలించారు.ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.పెద్ద వాల్గొట్,చిన్న వాల్గొట్ లకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని,త్వరలోనే పనులు చేపడతామని అన్నారు.ఎమ్మెల్యే వెంట ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి,ఏఎంసి డైరెక్టర్ మంత్య నాయక్,మాజీ ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ మునుపల్లి సాయ రెడ్డి,నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న బాలరాజ్,ఇందాల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి,హొన్నజీపేట్ మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి,సంతోష్ రెడ్డి,రామన్న గ్రామ శాఖ అధ్యక్షులు నర్సారెడ్డి,జనార్దన్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,మైలారం సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ అధికారుల తీరు, నిర్లక్ష్యంపై మండిపడ్డ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

## గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఫైర్

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గురువారం జరిగిన గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొని ప్రజాసమస్యల పై గళమెత్తారు. అధికారులు, ప్రజా సమస్యల పై



నిర్లక్ష్యం ప్రదర్శించడం ప్రజలను మోసం చేయడమేనని గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా అనేక ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకొని వచ్చారు.

### కుక్కల బెడద - ప్రజల ప్రాణాలకు హామీ లేకుండా పోతున్నాయి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, చిన్న పిల్లలు వీధి కుక్కల దాడికి బలై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నా అధికారులు నిద్రలేచే పరిస్థితి లేదని ఆమె మండిపడ్డారు. "జంతు ప్రేమికులతో సొసైటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, అది ఎందుకు ముందుకు కదల్లేదో అధికారులు చెప్పాలి" అని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

### అక్రమ కాంట్రాక్టర్ల మాఫియా

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పనుల్లో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని, అర్హత లేని కాంట్రాక్టర్లు



పెద్ద కాంట్రాక్టర్ల ముసుగులో అన్ని పనులు దక్కించుకుంటున్నారని, "ప్రజల పన్నుల డబ్బుతో జరుగుతున్న అభివృద్ధి పనులు నిజమైన అర్హుల చేతికి వెళ్లకపోవడం విచారకరం. ప్రజలకు నాణ్యమైన పనులు అందకపోవడమే కాకుండా, బోగస్ కాంట్రాక్టర్ల కారణంగా నగర అభివృద్ధి దెబ్బతింటోంన్నారు.

### అక్రమ ఎల్ఈడి హోర్డింగులు - ప్రమాదాలకు అడ్డాలు ఏకపక్ష హోర్డింగుల అనుమతులపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం

"గత సమావేశంలో అక్రమ హోర్డింగులపై నేను ప్రశ్నించగా 60 మంది హోర్డింగ్ నిర్వాహకులు ఉన్నారని అధికారులే చెప్పారనీ, కానీ ఇప్పుడు ఎలాంటి పారదర్శకత లేకుండా చైతన్య డిజిటల్ మీడియాకు ఏకపక్షంగా హోర్డింగుల హక్కులు కేటాయించామని బయటపెట్టారు" అని ఎమ్మెల్యే మండిపడ్డారు. అదే విధంగా ఎక్కడా కూడా కెమెరాలు లేకపోయినా అనుమతులు ఇచ్చిన తీరు అర్థం కాని విషయమని గళ్ళా మాధవి ప్రశ్నించారు."ప్రజా భద్రతను పక్కన పెట్టి, ఏ ఆధారంపై ఈ అనుమతులు ఇచ్చారు? ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఈ ఎల్ఈడి హోర్డింగులను వెంటనే తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.

### పేదలపై ఆక్రమణల పేరుతో దాడులు ఆపాలి

గుంటూరు నగరంలో ఆక్రమణ తొలగింపులు పేరుతో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు దీని వలన రోజువారి కూలి పనులు చేసుకుని బతికే పేదలు చితికి పోతున్నారు కాబట్టి పేదల కోసం నిబంధనలు సడలించి, వారికి మరో చోటా ఏర్పాటు చేసుకొని అవకాశం ఇవ్వలన్నారు.

### వీధి దీపాలు లేక చీకటిలో ప్రజలు - అసాంఘిక శక్తులకి అడ్డా

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో పలు డివిజ న్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పదేపదే కోరిన కూడా ఎక్కడా కూడా ఏర్పాటుచేసిన పాపాన పో లేదు దీనివలన మహిళలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అదేవిధంగా శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. అధికారులు మన సంతృప్తి పరచాలని ప్రజలకు అవసరమయ్య మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు

### డీసిల్టేషన్ పనులు - తూతూ మంత్రం

కాలువలలో డీసిల్టేషన్ పనులు సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు ఇళ్ల ముందు మురికి నీటితో ఇబ్బందులు పడుతున్నారని గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. "డీసిల్టేషన్ జరుగుతోందని చెబుతున్నారు, కానీ మాకు సమాచారం ఇవ్వడం లేదు. ప్రధాన కాలువల్లో తూతూ మంత్రం పనులు చేసి తప్పించుకుంటున్నారు" అంటూ ఆమె మండిపడ్డారు.

# ఇతరులకు పరువునష్టం కలిగిస్తే చిక్కులు తప్పవు

## చెన్నా ప్రమోధిని న్యాయవాది

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 29 భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) లోని సెక్షన్ 356 అనేది నేరపూరిత పరువు నష్టాన్ని వివరించి, వాటికి విధించే శిక్షలను తెలుపు తుంది ఒక వ్యక్తి మరొక వ్యక్తి ప్రతిష్టకు హాని కలిగించే లేదా దిగజార్చే ఉద్దేశ్యంతో అతని గురించి ఏదైనా తప్పుడు ప్రకటన లేదా ఆరోపణ చేయడం, ప్రసంగించడం లేదా ప్రచురించడం ద్వారా పరువునష్టానికి పాల్పడితే ఈ చట్టం వర్తిస్తుంది మాటల ద్వారా లేదా వ్రాసినా సంకేతాలు సైగలు చేసినా లేదా ఇతర కనిపించే ప్రాతినిధ్యాల ద్వారా చేసే సందర్భాల్లో పరువునష్టం పరిధిలోకి వస్తుంది ఈ నేరానికి రెండు సంవత్సరాల వరకు సాధారణ జైలు శిక్ష, జరిమానా లేదా సమాజ సేవ లేదా వీటి కలయిక ఉండ వచ్చు ఒక కంపెనీ లేదా సంఘం, అసోసియేషన్ లేదా ఏదైనా వ్యక్తుల సముదాయం గురించి తగిన ఆదారాలు లేకుండా ఆరోపణలు చేయడం పరువు నష్టంగా పరిగణించబడుతుంది. సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలో చేసే పరువు నష్టపూరిత పోస్ట్‌లకు కూడా ఇది వర్తిస్తుంది పరువు నష్టం జరిగినప్పుడు బాధిత పక్షం పరువు నష్టం కలిగించిన వ్యక్తిపై సివిల్ నష్టపరిహారం దావా కూడా వేయవచ్చు బాధిత వ్యక్తి లేదా వ్యక్తులు సొంతంగా నోటీసులను రూపొందించి పరువునష్టం కలిగించిన



వారికి పంపవచ్చు అయితే న్యాయ నిపుణుడిని ద్వారా పంపితే నోటీసు ప్రభావం పెరుగుతుంది పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి లీగల్ నోటీసు తప్పనిసరి కాదు కానీ లీగల్ నోటీసు పంపడం వలన కోర్టు బయటే సమస్య పరిష్కారం అయ్యేందుకు మార్గం ఏర్పడ వచ్చు.

### మినహాయింపులు

ప్రజా శ్రేయస్సు కోసం ఆరోపించడం, ప్రచురించడం పరువు నష్టం కాదని కొందరి న్యాయ నిపుణుల అభి ప్రాయం కానీ ఆ ఆరోపణలు ప్రజా శ్రేయస్సు కోసమో కాదో అనేది కోర్టు పరిశీలిస్తుంది ఎవరికైనా పరువు నష్టం కలిగితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదుకు నిరాకరిస్తే, కోర్టులో కేసు వేయొచ్చు , కోర్టు విచారణకు స్వీకరించి, నిందితుడిని సమన్లు జారీ చేస్తుంది. సాక్ష్యాలు, సాక్షుల సాక్ష్యాలు మరియు వాదనల తో విచారణ కొనసాగు తుంది కాబట్టి వ్యక్తిని లేదా వ్యక్తుల సముదాయాన్ని, ఏదైనా కంపెనీని లేదా ఏదైనా సంఘాలను అసోసియేషన్ లపై తగిన ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేసినా వారి పరువుకు భంగం కలిగే విధంగా పత్రికలు సోషల్ మీడియాల్లో ప్రచురించినా పరువునష్టం కేసుగా మారే అవకాశం ఉంటుంది తగిన ఆధారాలు లేకుండా ఆరో పణలు చేస్తే మాత్రం కోర్టుల్లో చిక్కులు తప్పవు మనం చేసే చర్యవల్ల ఇతరులకు హాని లేకుండా, వారి పరువుకు నష్టం వాటిల్లకుండా చూసు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తించుకోవాలి.

# ఆడారి ఆనంద్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీన్ మాధవ్ కాపాడుతున్నారా?

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ మురారి ఆడారి ఆనంద్ అవినీతి పై హౌస్ కమిటీ విచారణ ముందుకు వెళ్లకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కాపాడతారా?

విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 29 : విశాఖ డైరీని కుటుంబ సంస్థగా మార్చేసుకొని ఆడారి ఆనంద్ ఆర్థిక అవకతవకలు చేసారని కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ మురారి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆయన అవినీతి కప్పి పుచ్చుకోవడానికి అధికార పార్టీలో చేరుతుంటారని, టీడీపీ నుండి వైసీపీ లోకి, ఇప్పుడు బీజేపీలోకి వెళ్లారని అతని పై కూటమి ప్రభుత్వం శాసనసభ స్పీకర్ అయ్యన పాత్రుడు శాసనసభ్యులు జోతుల నెహ్రు నాయకత్వంలో హౌస్ కమిటీ వేసి విచారణకు ఆదేశించారని ఇంతలో ఆశ్చర్యం కలిగించేలా ఆడారి ఆనంద్ బీజేపీ లో చేరడం, చేరిన వెంటనే రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇవ్వడం చకచక



జరిగిపోయాయని, ఇప్పుడు ఆడారి ఆనంద్ అవినీతి పై హౌస్ కమిటీ విచారణ ముందుకు వెళ్లకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కాపాడతారా? ఆ వ్యూహంలో భాగంగానే ఆడారి ఆనంద్ ని ముట్టుకోనివ్వకుండా పీవీన్ మాధవ్ ఆడారి ఆనంద్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిని చేసారా? పార్టీలో ఎంతోమంది సీనియర్లు ఉండగా ఆడారి ఆనంద్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిని ఎలా చేసారని,విశాఖ డైరీ గిట్టుబాటు ధర కలిపించకుండ మావద్ద పాలు సేకరిస్తున్నారని, డైరీ రైతులు విశాఖ డైరీ వద్ద ధర్నా చేసిన విషయం పీవీన్ మాధవ్ కి తెలీదా అని ఆయన ప్రశించారు. సామాన్యులను దోచుకొనే కార్పొరేట్లకు బీజేపీ కొమ్ము కాస్తుందని మళ్లీ ఈ విషయంలో రుజువైందని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ ఈ నియామకం ద్వారా ఏదైన లబ్ది పొందార అనే అనుమానాలు వస్తున్నాయని జగన్ మురారి అన్నారు. ఆయన ఎలాంటి లబ్ధి పొంది ఉండక పోతే ఆడారి ఆనంద్ పై వేసిన హౌస్ కమిటీ విచారణను వేగవంతం చేసి నిజాలు భయట పెట్టాలని స్వయంగా ఆయనే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి పాడి రైతులకు న్యాయం చేయాలని జగన్ మురారి డిమాండ్ చేసారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620